Reg No. 1118

విడిపత్రిక ఒకఅణా.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్
ప్యాకిరి మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి
పంచ్రా క్వాలిటి వజ్రములు
అధరగాములకు ప్రసిద్ధి చెందినవి
అన్నివూళ్లలో షరాబుద్యాపారులవద్ద దొరకును.
నమ్మకమైన సీల్ కాట్లు
మాదిరిరామలు శెట్టి H.S.కృష్ణమూర్తి శెట్టి
త్రైయుత్తు
N.ఆదినారాయణ శెట్టి N.రంగారావు నాయుడు

ఆంధ్రపత్రిక

316096 Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 10-8-1944 No. 111

"పౌరస్వాతంత్ర్యాల రక్షించుకునే హక్కు సార్వజనీనం"

శాసనోల్లంఘనం గురించిన సంశయాలకు గాంధిమహాత్ముని జవాబు

బొంబైలో 'ఆగస్టు 9' ఉత్సవసందర్భంలో 24 గురు కాంగ్రెస్ వాదుల అరెస్టు



వార్ధా, ఆగస్టు 8: "మీ ప్రకటన తాత్పర్యం శాసనోల్లంఘనం చెయ్యనునా, వద్దనా అని అడుగుతున్నారు. పౌరస్వాతంత్ర్యాల రక్షించుకొనే హక్కు సార్వజనీనం. దానిపై దెబ్బపడినపుడు, దాన్ని కాపాడుకోవటానికి శాసనోల్లంఘనాస్త్ర ప్రయోగం విధి అయి తీరుతుంది. అదీ నా తాత్పర్యం." అని మహాత్ముడు ఇవాళ ఒక ప్రకటనలో చెబుతున్నాడు.

"అయిదుగురు, అయిదుగురు చొప్పున జట్లుజట్లుగా బయలుదేరి మౌనంగా ప్రార్థన చేసుకోవటానికీ, జండావందనం గైకొనటానికీ, వందేమాతరం పాడుకోవటానికీ, నలుగురు కూడేచోట జరుపుకోవలసిన అనుమతి నివ్వవలసిందని ఆగస్టు 8-వ తేదీన బొంబై పోలీసుకమిషనరుకు 25 గురు పౌరులు నోటీసు పంపారు. ఆసంగతి ప్రజలకు తెలియదు. ఒక్కకమిషనరుకే తెలియపరచారు. ఇంత విశేషమయిన ఓర్పును గ్రహించక, సభలకు అనుమతి నివ్వక పౌరస్వాతంత్ర్యహక్కును లాంఛనమాత్రం అయినా పరచటానికి జోక్యం చేసుకొన్నపుడు, నింద ప్రభుత్వంవారి దేకదా. ఇట్టి పరిస్థితులలో శాసనోల్లంఘనం ప్రారంభించటం విధి అవుతుందన్న సంగతి పత్రికలూ, ప్రజలూ గుర్తించలేరా? (యు. ప్రె.)

నిరాకరణకు ప్రభుత్వకారణం

న్యూఢిల్లీ, ఆగస్టు 9: బహిరంగ సమావేశాలలో "క్విట్ ఇండియా" తీర్మానం పూర్తిపాఠం చదవాలని గాంధిగారు ఆజ్ఞాపించారు. అదేకారణంగా సభలు జరగనివ్వలేదు. అమాట గాంధీగారు పదిశేకరు అధికారులు చెప్పారు.

24 గురి అరెస్టు

బొంబై, ఆగస్టు 9: మహాత్ముడు బొంబై రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు నారిందాస్ గారికి ఇచ్చిన ఆజ్ఞల పాలించటానికి ఇవాళ వుదయం 25 మంది ప్రభాతసమయాన 5 గం॥ కు కాంగ్రెసు జెండాలతో 5 గురు 5 గురుగ పతాకవందనానికి బయలుదేరారు. బయలుదేరిన వారిలో బొంబైరాష్ట్ర కాంగ్రెసు సంఘ పూర్వ కార్యదర్శి అబిదాలీ జఫర్ భాయ్ మరి 24 గురు వున్నారు. ఇది లాంఛనపూర్వకమైన ప్రదర్శనమే ఇట్లాచేస్తామని వారు ముందు కమిషనరుకు వ్రాశారు. పతాకవందనం విషయం, ఎంతముందు పాల్గొనేదీ ఒక్క కమిషనరుకు మాత్రమే చెప్పారు గాని ప్రజలకు తెలియనివ్వలేదు. ఈప్రదేశాలు చౌపతి, మాటుంగా ఈ 25 గురిలో ఒక్కరు అలస్యంగా వచ్చినందువల్ల అరెస్టుచెయ్యబడలేదు. మిగతా 24 గుర్ని పోలీసులు అరెస్టు చేశారు.

శనివారంనాడు గాంధిజీ యిచ్చిన ఆజ్ఞ మేరకు ప్రజలు వర్తించాలనీ, హర్తాల్ కాని, మార్కెట్లు, ఫ్యాక్టరీల మూసెయ్యటం కాని, సమ్మెలు కాని, బాహుళ్యంగా ప్రదర్శనాలు గాని జరుపరాదని నిన్న రాత్రి బొంబై మేయరు ప్రజలకు గట్టి వుత్తర్వులిచ్చారు. సోమవారం తమను ప్రత్యేకం పిలిపించి ఈ మాట గట్టిగా గాంధిజీ చెప్పారనిగూడ తెలిపారు.

మొత్తం 28 మంది

బొంబయి, ఆగస్టు 9: ఆగస్టు 9 దినోత్సవం సందర్భమున యీవాళ బొంబాయిలో ప్రధానమార్కెట్లన్నీ స్టాండ్ ఎక్స్ఛేంజి, బులియన్, దూది మార్కెట్లతో సహా మూయబడెను. పలు విద్యాసంస్థలలో విద్యార్థులు చాలామంది తమ తరగతులకు హాజరుకాలేదు. నగరములో ఉత్తరప్రాంతమున గల ఒక కాలేజి పూర్తిగా మూసివేయవలసివచ్చెను.

ఈవాళ ప్రాంతీయ కౌలమున నగరమువో పలుచోట్లలో జాతీయపతాకోత్సవము జరుపప్రయత్నించినందుకు అరెస్టు చేయబడ్డ 24 మంది కాంగ్రెసువారులు గాక మరి 4 గురిని కూడా పోలీసులు నిర్బంధించారు. అనేక భవనాలపై కాంగ్రెసు జెండా ఎగుర వేయబడెను. అ ప్రె.

విశాలసిరియా ప్రభుత్వ స్థాపన

కొన్ని ప్రతిపాదనలు

జెరుసలెం, ఆగస్టు 8: సిరియా, లెబనాన్, పాలస్తీనా, ట్రాన్స్ జొర్డాన్ రాజ్యాలన్నీ కలిసి ఒక ప్రభుత్వంగా ఏర్పడుటకు ఉద్దేశించిన ప్రతిపాదనలు సిద్ధమైనవి. రాబోవు మాసంలో అలెగ్జాండ్రియాలో జరుగబోవు అఖండ అరబ్ సమావేశంలో అవి చర్చకు వస్తవి. సిరియా అధ్యక్షుడు, ఇరాక్ మాజీ ప్రధాని ఈ ప్రతిపాదనలను చేసినవారు.

ఈ ఉమ్మడిప్రభుత్వం రాజరికంగా వుండవలెనా, ప్రజాస్వామిక రాజ్యం గావలెనా అన్న సంగతి ఆ ప్రభుత్వ అజమాయిషీలోకి రాగల ప్రజలు నిర్ణయించవలసిన దేనని ప్రతిపాదనల కర్తలు సూచించినారని తెలుస్తున్నది. మొదట అరబ్ లీగ్ ఒకటి ఏర్పడవలెనని ఉద్దేశం. వెనువెంటనే దానిలో ఇరాక్, సిరియాలు చేరిపోతవి. ఇష్టపడితే ఇతర రాజ్యములు కూడా చేరవచ్చును. అందులో చేరిన దేశములన్నీ కలిసి ఒక కౌన్సిలును ఎన్నుకుంటవి. దాని అధ్యక్షులు ఒక్కొక పర్యాయం ఒక్కొక్క దేశీయుడు వుంటాడు. ఈ రాజ్యపు అంతర్రాష్ట్రీయ సంరక్షణ, విదేశాంగనీతి, కరెన్సీ కంట్రోల్, రహదారులు, సుంకముల విధింపు, మైనారిటీల సంరక్షణ కౌన్సిల్ చూచే పనులు.

యూనులకు గ్రామీణ, మాండలిక పరిపాలక వ్యవహారములలో ఒక విధమైన స్వయంనిర్ణయాధికారం వుంటుంది. విద్యాలయాలు, ఆరోగ్యరక్షణ, పోలీస్ వ్యవహారాలు దీనిక్రిందనే వస్తవి. అయితే దీని మీద సిరియా ప్రభుత్వం సూపర్విజన్ వుంటుంది. దీనికి అంతర్జాతీయమైన సంరక్షణ హామీ వుంటుంది.

జెరుసలెంలో మూడు మతములవారు కలిసిన ఒక స్పెషల్ కమిషన్ ఏర్పాటవుతుంది. సంపూర్ణమైన ఆరాధనా స్వాతంత్ర్యం వుంటుంది. కావలిస్తే, లెబనాన్‌లోని మేరోనైట్ క్రైస్తవులకు కూడా ఒక ప్రత్యేకసాంప్రదాయికమైన పరిపాలకవ్యవహారం వుండగలదు.

ఈ విశాలసిరియా ప్రభుత్వ ప్రతిపాదనలు అంబులు. సర్వసాధారణంగా పాలస్తీనా శ్వేతపత్రాన్ని అంగీకరించారని తెలుస్తున్నది.

లండన్‌నుండి 17,000 తల్లుల బిడ్డల నిర్గమనం

రెక్కలబాంబుల పీడవల్ల

లండన్, ఆగస్టు 8: రెక్కలబాంబుల పీడవల్ల 22 స్పెషల్ ట్రెయిన్స్ వైలుబండ్లలో 17,000 మంది తల్లులు, బిడ్డలు లండన్ విడిచి వెళ్లినారు. ఈబాదులు పూర్తిగా ఆగిపోయేవరకు తిరిగి లండన్ వెళ్లకూడదని అందులో నూటికి 98 మంది నిశ్చయించుకున్నారనీ, వారు అక్కడే స్థావరాలు యేర్పాటు చేసుకుంటున్నారనీ ఆరోగ్యశాఖ కార్యదర్శిని ఒక ప్రకటనలో తెలియజేస్తున్నది.

పోలండ్ కొత్త ప్రెసిడెంట్

లండన్, ఆగస్టు 8: పోలండ్ (లండన్ మకాం) ప్రభుత్వాధ్యక్షుడవటానికి పోస్నాకాస్కీ స్థానే తామస్ ఆర్సిషూస్కీ నియోగింపబడెనని తెలుస్తున్నది.

ప్రపంచ ప్రభుత్వంలో గాంధిమహాత్ముడు

ఒక ఆంగ్లేయుని ఎన్నిక

లండను, ఆగస్టు 8: ప్రపంచ ప్రభుత్వ మంత్రిమండలికి అర్హుడెవ్వరు? అన్న ప్రశ్నకు సమాధానంగా "డెయిలీ మిర్రర్" సంపాదకీయలేఖకు లాకరు ఈ పేర్లను సూచించిరి: స్టాలిను, మదాం చాంగ్-కై-షేక్, ఐన్‌స్టీన్, గాంధి, ఒకగృహిణి. మొదటి అయిదుగురు వాస్తవిక ప్రపంచాన్ని పదలి వెళ్లకుండా నిత్యలోకానుభవం గలిగిన గృహిణి కాపాడగలదని ఉద్దేశం. స్టాలిన్ శ్రమజీవులకు మొనగాడనీ, మదాం చాంగ్-కై-షేక్ లోకజ్ఞానం గొప్పగా గలిగిన మహిళామణియనీ, ఐన్‌స్టీన్ శాస్త్రవేత్తయనీ, గాంధిద్వారా ఆసియాఖండ ప్రజాకోటి సర్వ ప్రపంచ ప్రభుత్వపక్షానికి రాగలదనీ లేఖకునిచేత ఆ పేర్లు సూచింపబడినవి.

తనవలెనే ఇరులు తమకు తోచిన పేర్లను ప్రపంచ ప్రభుత్వ మంత్రి మండలికి సూచింపవచ్చునని లేఖకుడు తెలియజేసెను.

టిడ్డింరస్తాపై జపాన్ సేనల ప్రతిఘటన

మిట్కినాలో శత్రునిశ్శేషం

కాండీ, ఆగస్టు 8: యుద్ధనిలేఖకి అలాన్ హంఫ్రీస్ బర్మా-అస్సాం సరిహద్దుయుద్ధగమనాన్ని గురించి ఇలా తెలియజేస్తున్నాడు:

"మా ఆక్రమణను ఆధారంగా పెట్టుకుని 14 వ సైన్యదళాలు శీఘ్రగతిని పురోగమించి కాబో, చిందిన్ లోయల మధ్యగా వున్న కొండప్రాంతాన్ని చేరగలిగినవి. ఖైదీలుగా పట్టువడిన జపాన్ సైనికులలో కొందరు క్షీణించి, నీరసించి, ఘయిదీశిబిరాలకు తీసుకుపోతూ వుండగా మార్గమధ్యంలో మరణించారు.

టిడ్డిం రస్తాపై ఇంఫాల్‌కు దక్షిణంగా 50 మైళ్లలో జపాన్ వారికి బలీయమైన రక్షణ స్థానాలే వున్నవి. తిరోగమిస్తున్న జపాన్ సేనల వెనుక భాగాలు ఇక్కడ భయంకరమైన ప్రతిఘటనను సాగిస్తున్నవి. ఐరప్పటికీ జపాన్ సేనలు కొన్ని రక్షణ స్థానాలను ఇప్పటికే నష్టపడవడం జరిగింది. కొండలపైవున్న ఈ శత్రు రక్షణ స్థానాలకు 150 గజాల దూరంలోనే పంజాబీ దళం ఒకటి చేరివున్నది

మిట్కినాలో శత్రుశేషం లేనట్టే మిత్రసేనలు యథేచ్ఛగా పట్టణంలో తిరుగుతున్నవి. మిట్కినాయుద్ధంలో 3650 మంది జపాన్‌వారు హతులైనారు.

హార్నల్ టిటో దళములు

లండన్, ఆగస్టు 8: హార్నల్ టిటోదళములు గ్రీస్ సరిహద్దుకు దాటి, ఎడిస్సా పట్టణాన్ని ఆక్రమించినవి. ఇది ముఖ్యమైన రహదారి కూడలి. శత్రుసైన్యము మార్గమున కిది దెబ్బ. రాయిటరు.

8 గురు ఆఫీసర్లకు మరణదండన

లండన్, ఆగస్టు 8: బెర్లిన్ సుప్రీంకోర్టులో విచారణముగిసి, హిట్లర్ పైకుట్రపన్నినందుకని 8 మంది ఆఫీసర్లకు మరణదండన విధింపబడినది. అందరినీ ఉరితీశారు. ఇంక అయిదుగురు ఆఫీసర్లను విచారించబోతారని జర్మనీవార్తాసంస్థ తెలియజేస్తున్నది.

మిత్రమండలి నౌకా ఒడంబడిక

లండన్, ఆగస్టు 8: యుద్ధానంతరం ఉదయించగల పరిస్థితులలో మిలిటరీ తదితర అవసరాలకొరకు, విముక్తప్రాంతాలకు సప్లయి నిమిత్తం తాము నౌకాబలాన్ని వినియోగించెదమని ఎనిమిది ప్రభుత్వములు అంగీకరించినట్లు నేడు బ్రిటిషు విదేశాంగ కార్యాలయం ప్రకటిస్తున్నది. ఫ్రెంచి నౌకాబల మంతా మిత్రమండలి వశమై వుంటుంది. ఇందువిషయమై జరిగిన చర్చలలో ఫ్రెంచి దాస్యవిమోచనసంఘం పాల్గొన్నదనీ, డెన్మార్క్ 'పరిశీలకు' డొకడు సభలో వుండెననీ, ఈ ఏర్పాట్లను గురించి ఇతరప్రభుత్వాలకు తెలియచేసి వారి ఆమోదాన్ని నిరీక్షించడ మవుతుందనీ ఆ ప్రకటనలో తెలియజేయడమయినది.

జర్మనులు వక్షిణ ఫ్రాన్స్ ఏడిచిపెట్టి వచ్చినారా?

జూరిక్, ఆగస్టు 8: బోర్డోవదలి జర్మన్ సైన్యం వచ్చేసిందనీ, విక్షీలో గల జర్మన్ సైనిక దళములను చూస్తే కేంద్ర, దక్షిణ ఫ్రెంచి ప్రాంతాలను తక్షణం జర్మనులు విడిచి వెళ్ళేటట్లున్నదనీ తెలుస్తున్నది.

కేన్‌కు దక్షిణాన తీవ్రయుద్ధం

బారెంటాన్‌లో అమెరికనుల ప్రవేశం: అవ్రాంచెస్‌వద్ద జర్మనుల విఫలయత్నం

లండన్, ఆగస్టు 9: కేన్‌కు దక్షిణంగా బ్రిటిష్, కెనడియన్ సేనల రంగంలో ప్రస్తుతం భయంకరమైన యుద్ధం జరుగుతున్నది. నార్మండీ రంగమంతటిలో ఇప్పటికలాగు ఇంటి ఉధృతంగా యుద్ధం సాగలేదు. కేన్—ఫలెయిసీ రస్తామైగా బ్రిటిష్ కెనడియన్ సేనలు దాదాపు నాల్గుమైళ్ల పురోగమించినవి. ఇక్కడ మిత్రసేనలు ప్రారంభించిన కొత్త విజృంభణ జయప్రదంగానే సాగుతున్నది. ప్రథమ లక్ష్యాలు మిత్రసేనలు పరపడినవనే చెప్పవచ్చు. కేన్‌కు దక్షిణంగా ఐదుమైళ్లదూరం ఎనిమిదిన్నరమైళ్లలోపుగా వున్న అనేక గ్రామాలు మిత్రపక్షమైనవి. ఆగ్నేయంగా 9 మైళ్లలోవున్న సింథియాను మిత్రదళాలు సమీపిస్తున్నవి. ఈ దెబ్బకు జర్మనులు తికమకపడుతున్నారు.

నైర్ రంగంలో జర్మనులు ఇప్పటికీ తిరోగమిస్తున్నారు. మోర్లైయన్ వద్ద జరిగిన శత్రు ఎదురుదాడిలో జర్మనులు ఎక్కువ దూరం చొచ్చుకు రాలేకపోయారు లా ఓరియంట్ పతనకు యే సూచన కనిపించడంలేదు. సెయింట్ మాలో వద్ద జర్మనులు తమ పరపళాలను దగ్ధం చేస్తున్నారు, అమెరికనులు బ్రెస్ట్‌కు 4 మైళ్లలో జర్మనులను ప్రతిఘటిస్తున్నారు.

బ్రిటిష్, కెనడియన్ సేనలు పెర్రీర్స్‌కు దక్షిణంగా విజృంభించి జర్మన్ శ్రేణిలోకి ఐదుమైళ్లదరకు చొచ్చుకుపోయిన వని కెనడియన్ సేనలతో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖకి తెలియజేస్తున్నాడు. కేన్‌కు దక్షిణంగా 8 మైళ్ల దూరంలో వున్న సెయింట్ పిరాన్ డీ కాల్మెన్సిల్ అటవీప్రాంతాన్ని మిత్రసేనలు దాటినవి. ఇప్పటికరకు మిత్రసేనలు అధికస్థానాలకు గురి కాలేదు. కేన్‌కు దక్షిణంగా కెనడియన్ శ్రేణిలో పెర్రీర్స్ కీలకస్థానం శత్రుశ్రేణిని విచ్ఛిన్నం చేయడంలో మిత్రసేనలు ఇక్కడ సాహసోపేతమైన పద్ధతులను అవలంబించినవి. కవచశకటాలతో మిత్రసైనికులు శత్రుశ్రేణిలోకి దూసుకుపోయారు. కెనడియన్ ప్రథమదళం ఫాంటినేలీ మార్మియాన్‌ను (జర్మనీ! ఒకమైలు వైరుతిదిశగా) లార్గ్వి కొనాన్, అనే గ్రామాన్ని (కేన్-ఫలెయిసీ రహదారిపై వున్నది) పట్టుకున్నది. డీక్రామిస్నిల్ పొలిమేర్లలో వున్న లాబాల్బిరాన్ వద్ద శత్రుప్రతిఘటన విఫలమైంది. కేన్‌కు దక్షిణంగా జరుగుతున్న యుద్ధాలలో మిత్రకవచదళాలు సైతం పాల్గొంటున్నవి.

2 వ పేజీ చూడుడు

వార్ధాలో సభలపై నిషేధం

వార్ధా, ఆగస్టు 8: ముందుగా తమ అనుమతి లేంది ఆగస్టు 9, 10 తేదీలలో సభలు, ఊరేగింపులు, మొదలైనవాటిని జరపరాదంటూ వార్ధా జిల్లా మేజస్ట్రీటు ఉత్తరువు చేసెను. వార్ధా టౌనులో టాంటాం ద్వారా ఉత్తరువును సాటించారు.

మహాత్ముని దర్శనం

8-వ తేదీన 50 మంది కాంగ్రెసువారు నాగపూరునుంచి వచ్చి సేవాగ్రామంలో గాంధీజీ దర్శనం చేసుకువెళ్లారు.

స్వతంత్రరాజ్యంగా ఎల్లా సమన్వయించి సృష్టింపదలచారో భగవంతుడికే తెలియాలి. ఉన్మాదప్రపంచంలో సాధ్యంకాని దేముంది? ఈదుర్గతిని తలచుకుంటే దుఃఖం వస్తోంది. నామనఃఖం ఏమని చెప్పగలను. మాట్లాడకుండా జపంచేస్తూ కూర్చోండని జిన్నాగారు వేడుకొంటున్నాడు. అందులో ఆశ్చర్యంలేదు. ఆయనలర్థమూ ఆయన చేతిలో పడుతోంది. అది పడటం గుప్పెడి ముయ్యెట మే ఇక తరువాయి. భారత విభజనను ఇచ్ఛగించనివారు ఏం చెయ్యాలి. జరిగేదేదో జరిగిపోయేవాక నోరుమూసుకు కూర్చోవలసిందేనా? చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనం లేదు. మహాత్ముడు నిశ్చితాభిప్రాయానికి వచ్చాడు. భారతీయులస్థిరచరాస్తులబ్రిటిషు ప్రభుత్వం ఎల్లాయితే పరిపాలిస్తుందో భారతీయుల మానసరాజ్యాలను కాంగ్రెసు పరిపాలిస్తోంది. అల్లాంటి కాంగ్రెసుకు ఆయన ప్రాణం. ఆయన నమ్రత ఆ ముక్కకు ఒప్పుకోనివ్వకపోవచ్చు. కార్యసంఘంలో స్వతంత్రంగా తమకు తాము ఆలోచించి, తాము అనుకున్నదాన్ని అనుకున్నట్టు ఖండితంగా కక్కగలిగినవాళ్లు ఏకాగ్రమందోవున్నారు. వారి సమావేశంలో తీవ్రంగానే రాద్ధాంతసిద్ధాంతాలు జరగవచ్చు. చచ్చు తీవ్రతరమైతే, చివరకు పర్యవసానం అందరూ కళ్ళనీళ్లు గుక్కకోవటం, అంతా ఒక్క మాటకు రావటం జరుగుతుంది. ఆ సంగతి గాంధీగారికీ తెలుసు, నాకూ తెలుసు. ఫలానావిధంగా నేను రాజీకి వస్తాను అని ప్రజలకు చెప్పకుండా వెళ్లి జిన్నాగారితో ఏం మాట్లాడుతాడు? పూనాపాక్టుకి దక్కాపడుతున్న బెంగాలు దీన్ని చూసి గర్జించి పెడితే-రండి-నాకు నచ్చచెప్పండి, అంటే అది అంతేలేకా? కొత్తసంగతులు తీసుకువెడితే నేగాని ఆయనకు నచ్చచెప్పటం సాధ్యంకాని పని. మంచి చెడ్డలుగాని, ప్రజల మనోభావాలుగాని, విభజనవల్ల వచ్చే వుపద్రవాన్ని గూర్చిగాని కొలాన్నీ, మాటలను ఎవరూ వృథాచేసుకో నవసరంలేదు. అందుకు సంబంధించిన ప్రజానిర్ణయం సరిపోతుందని వారిభావం కావచ్చు. అయితే ఆ ప్రాంతాల పరిహద్దులు నిర్ణయించేవారే విభజనకర్తలు కాలా? అది ప్రజానిర్ణయానికి ముందా, వెనకా? ఈ విషయమై భారం నెత్తిన వేసుకున్న ముగ్గురు పెద్దలలో ఏ ఒక్కరూ కూడా ఆ ప్రాంతి (దెబ్బ తినే) పాలు కాలేదు. అందు ఇద్దరు మారు పార్టీకో సంబంధంలేదని తమవ్యక్తిప్రాధిపమును ప్రజలు పలుకుచున్నారు. ఇది ఈ భారతదేశ రాజకీయాలకే చెల్లిపోయింది.

'దేశవిభజన హానికరం'

భారతీయైక్యమును కాపాడమని హెచ్చరిక



గాంధిజీకి వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారి విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 9; "సంస్థానాధీశుల విశ్వాసాన్ని సంపాదించాలంటే, దేశాంతర భారతీయుల హక్కుల సంరక్షించాలంటే, మన ఆర్థిక సంపదను మన అభ్యుదయానికే వినియోగించుకోవాలంటే, భారతదేశంలోని వివిధసంస్కృతుల మేళవించాలంటే, సాటి రాజ్యాల్లోనూ ప్రపంచ రాజ్యాలలోనూ పరువు ప్రతిష్ఠలకో తిరగాలంటే, మహాత్ముడు, ఆయన అనుచరులూ ఇప్పటి తప్పుదారిని వదలిపెట్టాలి. భారతదేశ అఖండ తత్వం ఒక నిజమైన సత్యం. వాస్తవమైన విషయం. సంపూర్ణ స్వాతంత్ర్యం అనర్హణీయమైన వస్తువే. కాని ఇప్పుడది ఎండమావైపోయింది. మన మిత్రులు ఒకదాన్ని త్యాగం చేస్తున్నారు. ఇంకోదాన్ని అందుకోలేకుండా వున్నారు" అని రైటానరబిల్ శ్రీనివాసశాస్త్రిగారు ఇవాళ ఒక ప్రకటన చేశారు.

శ్రీ శాస్త్రిగారి ప్రకటన ఈవిధంగా వుంది: అఖండభారతస్వరం తరఫున మహాత్మునీ, సెప్రూపండితునీ, భారతశాంతి మాతలుగా, ప్రపంచ శాంతిసమావేశానికి జాతీయప్రభుత్వం పంపుతుందని ఆశపెట్టుకొంటూ నస్తున్నాను. మహాత్ముడు, ఆ శాంతిసమావేశానికి పోయేభాగ్యమేపడితే, భారతఖండంలోనే (హిందూస్తాన్) అనే ఒకఖండంతరపునసే ప్రతినిధిగా సెల్ల సంతృప్తుడయ్యేటట్లుంది. సంస్థానాలను మినహాయిస్తే మరి రెండు స్థానాలు— పాకిస్తాన్, బెంగాలిస్తాన్ కనిపిస్తున్నాయి. ఒక నెయ్యిమైళ్లు మధ్య దూరంవుండగా ఈ రెండుప్రాంతాలను ఒక్క సమగ్రమైన

తూర్పుప్రష్యాలో తీవ్రయుద్ధం

స్వరక్షణకు నాజీలప్రచండప్రతిఘటన

లండన్, ఆగస్టు 8: రష్యన్ బలాలు పోలెండులో క్రాకోవైపు దండయాత్ర సాగిస్తూ జర్మన్ శ్రేణిని ఛేదించి విస్తారమైన ప్రదేశమున లోనికి చొచ్చుకొని పోతున్నయి. ఉత్తర రంగంలో తూర్పుప్రష్యా దక్షిణపార్శ్వములో ఎర్రసైన్యం ఒక కొత్తదాడిని ప్రారంభించినది.

క్రాకోకు 80 మైళ్లు యీశాన్యంగానున్న కీల్సు ఆగ్నేయముగా 50 మైళ్లలోను విస్తులా నదిమీద యుజే బారానోవు అను పోలిష్ పట్టణంవద్ద రష్యన్లు గండికొట్టినారని జర్మను ప్రకటన యీవాళ తెలిపెను. సోవియట్లు తూర్పుప్రష్యాపై పెద్దపెట్టున విజృంభించుటకు పూర్వం వారి విమానాలు తూర్పు ప్రష్యా మీద ఉగ్రమగు దాడులు జరుపుచున్న కారణమున ఆ ప్రదేశాలలో బ్రహ్మాండమైన మంటలు చెలరేగుచున్నవి. ఇతర రష్యన్ సేనలు సిలీషియా టిల్సిట్ రోడుమీదికి దాడి చేస్తున్నాయి.

తూర్పురంగానికి కొత్తగా 16 జర్మను దళాలు

మాస్కో, ఆగస్టు 8: తూర్పు రంగానికి జర్మనులు, జూలై 15 వ తేదీ నాటికంటి యితర దేశాలనుండి కొత్తగా 16 డివిజనులను చేరవేశారని సోవియటు అనుబంధ ప్రకటన తెలుపుతోంది. డ్రోహోబిజ్ పరిసరాలను వాయవ్యములోను 700 జర్మనులను సోవియట్లు హతమార్చారని కూడా అదే ప్రకటన తెలిపెను.

తూర్పుప్రష్యాపై దాడులు

రష్యనులు తూర్పు ప్రష్యామీదికి త్రిముఖముగా దండెత్తుచున్నారు. కొనాస్ పచ్చి మోత్తరంగాను, బియాలిస్టాక్ వాయవ్యంగాను బియాలిస్టాక్ నైరతిగాను యీ దాడులు సాగుచున్నాయి. జర్మను నిరోధం అంతకంతకు ఎక్కువగుచున్నది. తూర్పు ప్రష్యా యుద్ధానికై సోవియటు సేనలు టాంకులు, శతఘ్నులు విరివిగా రణరంగానికి పంపబడుచున్నవి. రష్యన్ బలాలు సిలీషియా టిల్సిట్ రస్తాలో శత్రు ప్రతిఘటన ఎక్కువగా నున్నదనూ చొచ్చుకొని పోవటానికి యత్నిస్తున్నాయి. దక్షిణానకార్పేతియన్ వద్ద పోరాటం కూడా శత్రువుకు ప్రతికూలంగానే సాగుతోంది. ఇక్కడ రష్యనులు మరికొన్ని ముఖ్య స్థానములు పట్టుకొన్నారు.

జర్మను ప్రకటన

బారానోవువాయవ్యాన రష్యను సేనలు భేదించుకొని వచ్చాయి. వెంటనే మన సేనలు తిరుగుదాడి ప్రారంభించాయి. తీవ్ర పోరాటం సాగుతోంది. బిర్సన్, ద్విన్స్కు, ద్విన్సాలకు ఉత్తరాన మన సేనలు రష్యనులను బలముగా నిరోధిస్తున్నాయి నిన్న అమెరికా విమానాలు ఎసవ సైలేషియా మీద బాంబువేశాయి. (రాయిటరు.)

మా సరుకు విడుదల
అమ్మకము
క్రిక్కిరిసిన 2-వ వారము జరుగుచున్నది.
మా ప్రత్యేక ధరలు
బెంగాల్ ప్రింటెడ్ శుద్ధమైన పట్టుచీరలు 6 గజాలు రు. 39-8
చీరలకు శుద్ధమైన బెనారెస్ సిల్వర్ బార్డర్లు 9 గజాలు ,, 12-8
ప్రింటెడ్ టస్యూ చీర 6 గజాలు ... ,, 95-0
ప్రింటెడ్ నూలు చీరలు 6/9 గజాలు. ... ,, 8-12 నుండి
రెడీమేడ్ సట్కా పెటికోట్లు అన్నిరంగులలో... ,, 9-8
త్వరగా వచ్చి మేలురకము ఏరుకొనుడు.
బెనారెస్ సారీ మ్యూజియం
191, హాంటో రోడ్, మదరాసు.

WANTED

WANTED MATRICS, NON-Matrics for sub offices establishments in Madras Presidency. Apply: The Indo Finance & Transportation Corporation, Delhi.

కావలెను

మంచిస్థితిలో వుండి బాగా పని చేయుచున్న ఒక పూర్తి సెకండ్‌హాండ్ టాకీ యెక్విప్‌మెంటు కావలెను. వివరములకు;

ఎం. సి. సోమప్ప, ల్యాండు లార్డు, యెమ్మిగనూరు పోస్టు (ఆదోని తా॥ బళ్లారి.)

విజయనగరములో మహారాణి గోషా ఆస్పత్రికి ఒక స్టాఫునర్సు (ఇంగ్లీషు ట్రెయిన్డు) ఉద్యోగమునకు దరఖాస్తులు కావలెను. జీతము స్కేలు రు. 75-5-100. వయస్సు, అర్హతలు తెలియపరచుచు, దరఖాస్తులు 1-9-44 తేదీలోగా విజయనగరములో విజయనగరము యెస్టేటు కలెక్టరు గారికి చేరులాగున పంపుకొనవలెను.

కే. ఎన్. అనంతరామన్,
ఐ. సి. ఎస్. యెస్టేటుకలెక్టరు.

నోటీసులు

కోరపుట్ జిల్లా, (బి. సింగపూర్) కమతాపోస్టు, పాపయ్యకుమార్తె వై.ఎస్.ఎన్. మూర్తిగారి యేజన్సీ రద్దుచేయడమైనదని యిందు మూలముగా తెలియజేయడమైనది.

విశ్వభారతి యిండస్ట్రియల్సు, పల్లికొన్నుపోస్టు, నార్తుమలబార్, కన్ననూరు.

గుత్తి టౌన్‌లో వుండే శింహాద్రి రామయ్యఅయిన నేను ఇందుపల్ల తెలియజేయడ మేమనగా, నాకు (1) యల్లయ్య, (2) వెంకటయ్య అను కొమారులు వున్నారు, నాకు పిత్రార్జితపు ఆస్తులు ఏమియు లేవు. నా స్వయార్జితపు ఆస్తులుమాత్రము నాకు హక్కు గలిగి, నాస్వాధీనానుభవములో వున్నవి. నా స్వయార్జితపు ఆస్తులు నా అనంతరం నా కోడలగు యల్లయ్యభార్య కామాక్షమ్మకున్ను, నా రెండవకొమారుడు వెంకటయ్యకున్ను చెందులాగున వీలునామా రిజిష్టర్ చేయించినాను. నా ఆస్తిలో నా మొదటికొమారుడు యల్లయ్యకు ఏవిధమగు హక్కు కలుగచేయలేదు. నా మొదటి కొమారుడు యల్లయ్య సుమారు అయిదు, ఆరుసంవత్సరములనుండి దుస్సాంగత్యములవల్ల లోకులవద్ద అప్పులుచేయుచు దుర్వ్యయము చేయుచున్నట్లు నాకు తెలిసినది. ఇతడు వేరుగా కాపురమున్నాడు. ఇతనికి నా కుటుంబపు, నా స్వయార్జితపుఆస్తిలో ఏవిధ మగు హక్కు లేదు. కాబట్టి యితడు యిది చదరలో యితరులకు ఇవ్వవలసిన బాకీలుకానీ, యికముందు చేయబోవు బాకీలు కానీ నన్నుకానీ, నా స్వయార్జితపుఆస్తినికానీ, బాధించవుగనుక యితనికి బాకీలు యిచ్చువారు తమ స్వంత జవాబుదారీతో యిచ్చుకోవలసినది.

సింహాద్రి రామయ్య,
2-8-44 గుత్తి, అనంతపురంజిల్లా.

మద్రాసు హైకోర్టుఆఫ్ జూడికేచరు

టెస్టేమెంటరీ అండ్ యిన్‌టెస్టేట్ జూరిస్‌డిక్షన్

ఓ. పి. నెం. 161 ఆఫ్ 1944

చనిపోయిన తుమ్మపూడి సుబ్బారాయుడు వీలునామా విషయములో.

పిటీషనరు: — తుమ్మపూడి తాయమ్మ.

ఒంగోలులో 2-3-1944 తేదీన చని పోయిన తుమ్మపూడి సుబ్బారాయుడు తాలూకు 29-2-1944 తేది వీలునామా సందర్భమున, సదరు వీలునామానుబట్టి వారసులలో నొకరగు తనకు, సదరు తుమ్మపూడి సుబ్బారాయుడు ఆస్తులకు, జతపరిచిన వీలునామాతో, లెటర్సు ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మంజూరు చేయవలసినదిగా కోరుచు పిటీషనరు మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరులో పిటీషను దాఖలుచేసియున్నదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆస్తిమొత్తం విలువ రు 1,48,095-10-0 లు గాను నికరము విలువ రు. 4,687-0-0 గాను ప్రమాణము మీద తెలియజేయబడినది.

సదరు పిటీషనుకు ఆక్షేపణ తెలుపదలచిన వారందరున్ను కోర్టులో హాజరై తమ ఆక్షేపణం తెలియపరచు కొనవచ్చును

కే. గోపాలస్వామి,
పిటీషనరు తరఫు అడ్వకేటు.
375, ఎస్ప్లనేడ్ మద్రాసు, 8 8-14.

బహిష్టు ఏకారణముచేతనైనా సరే 4, 5 దినములుగా నిలిచిపోయినదో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గం॥లో గుణము కన్పించును. చెడుపుచేయదు. ఖరీదు రు 2/8. నంతాన నిరోధమునకు "వర్షత" శాశ్వతము రు. 3-0-0. తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
tockists:-Appah & Co., Esplanade, Madras.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ బ॥ సప్తమి 1944 సం॥ ఆగస్టు 10 గురువారం సూ॥ ప రా 3-8 అశ్విని సా 6-8 వర్జ్యం ప 2-21 మొ 3-51 కు.

బ॥ అష్టమి ఆగస్టు 11 శుక్రవారం సూ॥ అ రా 1-15 భరణి సా 5-0 వర్జ్యం తె 4-39 మొ 6-12 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ బ॥ సప్తమి
గురువారము

ధాన్యసేకరణ విధానం

యుద్ధ కాలావసరముల ననుసరించి ప్రజల హక్కులనేకములకు తీవ్ర పరిమితు లేర్పడటమే గాక, కొన్ని సందర్భములలో వాటికి ఉద్వాసనముకూడ చెప్పబడునన్న సంగతి అందరికిని తెలిసినవిషయమే గాక, అనుభవసిద్ధము కూడను. ఈ పరిస్థితి రాజకీయసిద్ధాంతములు రాజ్యాంగ విధానము ననుసరించి ఏర్పడ్డ పౌర హక్కులకే గాక, వ్యక్తుల ఆస్తిపాస్తులకుకూడ వర్తించుట సంభవించును. ఇది నిత్యజీవితములో నే డందరును అనుభవించుచున్నారు. యుద్ధ కాలమున ఇది తప్పనిసరి. వ్యక్తిజీవనము, తద్వారా సంఘజీవనము, ఈ పరిస్థితికి తగినట్లు సంస్కరించుకొనవలసియున్నది.

అయితే ఈ సందర్భములకు అను సరణీయముగా ప్రజలు ప్రవర్తించుటకుగాను ప్రభుత్వము నిర్మించుచున్న చట్టముల ఆచరణలో, ప్రజలకు అనవసర కష్టములు ఇబ్బందులు కలుగకుండ చూడవలసియున్నది. అనగా చట్టము ఏ ఉద్దేశముతో నైతే చేయబడినదో, ఆ ఉద్దేశమును సాధించుట తప్ప, మరి ఇతరమైన అసౌకర్యము లే మాత్రము ప్రజలకు కలుగరాదు.

ఈ దృష్టితో కనుక పరిశీలించినట్లయితే ప్రభుత్వమువారు ధాన్య సేకరణకుగాను అవలంబించుచున్న పద్ధతివలన ప్రజలకు, అనగా రైతులకు, అనవసరమైన ఇబ్బందులు కలుగుచున్నవనుటకు సందేహములేదు. దినదినము ఈ సందర్భములో రైతు ప్రతినిధులు పత్రికలలో చేయు ప్రకటనలు గమనించిన ఇది ధ్రువ పడగలదు.

ఇంతకు పూర్వము ఒకరికి, వారి ధాన్యము రిక్విజిషను చేయడమైన దని తెలిపిన, సరకు ఇచ్చుటకుగాను వారము గాని రెండు వారములు గాని వ్యవధి ఉంటూ వచ్చినది. ఈ మధ్య ఆ వ్యవధి మూడు రోజులకు తగ్గింపబడినది. రైతు, బియ్యము ఇవ్వడమా, లేక ధాన్యము ఇవ్వడమా అన్న నిర్ణయము అతని ఇష్టాయిష్టములనుండి తొలగించి కొనుగోలు అధికారికే ఇవ్వబడినది. దీనివల్ల రైతుకు కొంత ధనరూపమైన రాబడి తగ్గవచ్చును. కాని ప్రస్తుతము మేము అధికారుల దృష్టికి, తీసికొని రాదలచిన విషయము ఇది కాదు. రిక్విజిషనువల్ల రైతు మీదపడే ఇతర బాధ్యతలను గురించి. కొన్నికొన్నిస్థలములలో, ఏ ఆసామి ధాన్యము రిక్విజిషను చేయబడినదో, ఆ ఆ సామి యే సరకును నిర్ణీత కాలములో నిర్ణీతమైన మిల్లుకు చేర్చవలసినదిగా ఆర్డరులు వేయుచున్నట్లు తెలియుచున్నది. ఇది అనవసరమైన బరువును ఆ సామి మీద మోపినట్లవును. న్యాయముగా ఆ బాధ్యత రిక్విజిషను అధికారులే వహించవలసియున్నది. అదీగాక అదను గాని సమయములో ఈ విధమైన బాధ్యతను రైతు వహించవలెననిన చాల కష్టము. కొన్ని గ్రామములకు రాక పోక సౌకర్యము లుండవు. ఉన్నప్పటికీ వ్యవసాయ తరణములో, స్వంత బండీ ఎడ్లకే కాక, గ్రామ మొత్తము మీద కూడ ఎవరికీ వీలుండదు.

దీనికి తోడుగా గతవారములో ప్రభుత్వమువారు మరొక ఆర్డరును ప్రకటించిరి. ఏ భూస్వామికూడ పంటను చేను నుండి కొనుగోలు అధికారి అనుమతిలేక తీసికొని పోగూడదని ఈ ఆర్డరు తెలుపుచున్నది. ఇది ప్రస్తుతము ఒక మలబారు రాష్ట్రమునకే వర్తించినప్పటికీ, ఏక్షణములో నైనా అన్నిజిల్లాలలోనూ అమలుకు రావచ్చును. ఈ ఆర్డరును వేయుటలో అధికారుల సదుద్దేశములు ఏవైనప్పటికినీ, ఆచరణలో మాత్రము దీనివల్ల అమితనష్టము, ఇబ్బందులు. ఆ సామీ మీద కలుగక మానవు. ఒక్కొక్క ఆసామికి ఒకే ఊరిలో అనేక చోట్ల పొలము లుండటమే గాక, సరిహద్దు గ్రామాలలో కూడా పొలము లుండును. వీటన్నిటినైరును కలిపి అనువైన చేలో కుప్పవేయటము అనుకూలము. ఈ ఆర్డరు కనుక కట్టివేత సమయములో కొనుగోలు అధికారి, ఒక ఆసామికి జారీ చేసిన పరిస్థితులు ఎలా ఉండునో చెప్ప నవసరం లేదు. కుప్ప వేసిన తరువాత కనుక జారీచేసిన గుడ్డిలో మెల్లగా ఉంటుంది.

అయితే మరొక విషయమున్నది. వ్యవసాయదారుడు పంట సమయములోనే కిస్తీలు మొదలైన వి కట్టవలసియున్నది. అతను సాలు పొడుగునా చేసిన ఖర్చునంతా ఈ పంట ధాన్యమ్ము తీర్చవలసియున్నది. అంతే కాక భూమిని చేసేవారందరు స్వంతదారులై యుండరు. చాలామంది కౌలుదార్లు అయి ఉంటారు. పంట సమయములో కట్టుబడి కౌలువవలిసిన దని భూస్వామి తొందరచేయడము కన్గు. ఈలోపల ధాన్యరూపకంగా అనేక మందికి బాకీలు తీర్చవలసి ఉంటుంది కాబట్టి కొనుగోలు అధికారి తన ఆర్డరును మాత్రము, జారీచేసి ఊరకొనిన రైతులకు ఇబ్బందులు అనేక రూపములుగా ఉండునని వేరే చెప్పనక్కరలేదు. దీనికితోడు, రైతు, కుప్పలకు, కళ్లములలోని వడ్లకు, కాపలా గాస్తూ కూర్చొని యుండవలెనంటే అతని మనోవ్యథ ఊహించవలసినదేగాని వర్ణించ వీలులేదు.

న్యూగినీలో మిత్ర పురోగమనం

ఫిలిప్పైనులపై అమెరికా విమానాలు

న్యూగినీ, ఆగస్టు 7: మిత్రకార్యాలయ ప్రకటన యిలా దెలుపుతోంది. బ్రిటిషు న్యూగినీలో అయిదవ తూర్పుగా చిక్కుకొనియుండే శత్రు సేనల మీదికి పురోగమించుటను అమెరికను సేనలు తిరిగి ప్రారంభించాయి. కారోలైన్స యందలి యాప్‌దీవిపై అమెరికా విమానాలు 30 టన్నుల బాంబులు అదివారంనాడు వర్షించినయి. అమెరికన్ విమానాలు తరుచూ సాగిస్తున్న దాడుల మూలాన యాప్ దీవిలోని శత్రు విమానాశ్రయం చాలా పాడై యుండవచ్చునని దోచుచున్నట్లు మెకార్థరు సేనాని ప్రకటిస్తున్నాడు. సెరాం దీవుల దక్షిణాన 1500 టన్నుల శత్రువర్తకనౌక కూడ బడెను.

గ్వామ్‌లో పురోగమనం

గ్వామ్ ఉత్తరదిశలో శత్రు ఆక్రమిత ప్రదేశములో మూడింట ఒకభాగం యిప్పటికి మిత్రవశమైందని అడ్మిరలు నిమిట్జు ప్రకటన దెలుపుతోంది. పైరుతి పెసిఫికు ప్రాంతాలమీద అమెరికా విమానాలు దాడులు చేస్తున్నాయి.

ఫిలిప్పైనులపై దాడి

న్యూయార్కు, ఆగస్టు 7: అమెరికా విమానాలు ఫిలిప్పైనులందలి డావావోమీద దాడి గావించెనని జపాను వార్తాసంఘం దెలిపిన వార్తను మిత్రయుద్ధ కార్యాలయ ప్రచారశాఖ దెలుపుతోంది. ఆదాడి అర్థమవస్సుతో జరుపబడిన దాడియని వర్ణించబడెను. రాయిటరు.

వివిధరాష్ట్ర ధాన్యాల సప్లయి సభ

సప్లయి పద్ధతులు బాగాలేవని బెంగాలు ఆక్షేపణ

ఢిల్లీ, ఆగస్టు 8: ఏరాష్ట్రప్రభుత్వాలు ఆహారధాన్యాలు సప్లయి చేయుచున్నవో, ఏ రాష్ట్రములు ఆహారధాన్యాలను సప్లయి పొందుచున్నవో ఆయారాష్ట్రముల ప్రభుత్వాధికారవర్గముల ప్రతినిధుల సభ నేడు ఢిల్లీలో సమావేశమైనది.

ఆహారధాన్యములు మంచి రకమైనవిగా సప్లయి చేయబడుటకు ఏ వ్యవహారపద్ధతి అవలంబిస్తే మంచిదో ఆ విషయమై ఆలోచించుటకు యీ సభవారు పూనుకొన్నారు. సప్లయి అగుచున్న ఆహారధాన్యములు మంచి రకమైనవిగా ఉండునట్లు చూచుటకు ఒకరకమైన తనిఖీపద్ధతిని ఇండియా ప్రభుత్వము ఏర్పాటు చేయదలంచి యున్నట్లుగా తెలియుచున్నది. కాని, యీ ఆహారధాన్యములను తెప్పించుకొనుచున్న రాష్ట్రముల తాలూకు ప్రభుత్వములు ఆ పద్ధతి బాగా లేదని అభిప్రాయపడెను. ముఖ్యంగా బెంగాలు రాష్ట్రం అభిప్రాయపడింది.

ప్రస్తుతం అమలులో నున్న కంట్రోల్డు సప్లయిపద్ధతి అమలులో ఉండియేడల మంచిరకమైన ఆహారధాన్యాలు లభించవు సప్లయిచేసే రాష్ట్ర ప్రభుత్వాలకు సరకు తీసికొనివచ్చే ఏజంట్లు కొందరున్నారు. ఈ ఏజంట్లకు పైకం ముందుగా యివ్వబడుతూ ఉంటుంది. అందువల్ల వారు సప్లయి చేసే సరకు నాణ్యమైనదిగా ఉండదు. కాబట్టి ఏజంట్లద్వారా రాష్ట్రీయ ప్రభుత్వాలు సప్లయి చేసే పద్ధతిని విరమించి, మామూలు వర్తక వ్యాపార మార్గముల గుండా సరకును సప్లయి చేయాలి. ఒకరమ్ము వర్తకులు మరొకరాష్ట్రపు వర్తకులకు సరకును సప్లయి చేసేటట్టుగా సౌకర్యములు కలుగనెయ్యాలి.

వైసిడెంట్ ఎన్నికకై ఇండియాలో ఏర్పాట్లు

అమెరికన్ల హడావిడి

న్యూఢిల్లీ, ఆగస్టు 7: అమెరికా వైసిడెంట్ ఎన్నికలలో ఇక్కడి అమెరికన్ పౌరులు వోట్ చేయుటానికి ఏర్పాట్లు జరుగుచున్నవి. నవంబర్ 7 వ తేదీకి ఇక్కడ వోట్లు దాఖలైన కాగితాలు అమెరికా వివిధ రాష్ట్రములకు చేరవలెను. విమానం ద్వారా ఈ కాగితాలను ప్రత్యేకంగా పంపించే ఏర్పాటు జరిగింది. (స్వ వి)

రాజ్యచతుష్టయ సమావేశం వాయిదా

వాషింగ్‌టన్, ఆగస్టు 7: రాజ్యచతుష్టయ సమావేశం ఆగస్టు 14 వ గాక 21వ తేదీన జరుగుతుందని అమెరికా (తాత్కాలిక) విదేశాంగమంత్రి స్టెటినియస్ తెలియజేస్తున్నాడు. రష్యా ప్రభుత్వానికి మరి కొంత వ్యవధిని కల్పించే నిమిత్తం ఈ వాయిదా వేయబడినదట.

శ్రీ స్వామినాథన్ ఐ. సి. యస్. గారి కేసు

సెషన్సు కోర్టులో విచారణ ప్రారంభం

రాజమహేంద్రవరం, ఆగస్టు: 8 రాజమండ్రిలో ఇదివరలో జాయింటు మేజస్ట్రేటుగా పనిచేసిన శ్రీ టి. యస్. స్వామినాథను ఐ. సి. యస్. రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు కోర్టులో బెంచి సమక్షాన్నా పనిచేసిన శ్రీ కూచి అచ్యుత రామయ్యగార్ల మీద ఇండియను పీనలు కోడ్లు 120 బి, 409, 477, 477 ఏ, 466, 467 సెక్షనలక్రింద తేబడిన కేసు నిన్న రాజమండ్రి సెషన్సు కోర్టులో సెషన్సు జడ్జీ జనాబ్ ఖాదిర్ మహమ్మద్ నాయనాన్‌సాహేబు బహద్దరుగారి ఎదుట విచారణకు వచ్చెను.

సెషన్సు జడ్జీగారు ముద్దాయిల మీద నున్న 37 చార్జీలను చదివి వినిపించగా ముద్దాయి లిద్దరును తాము నిర్దోషుల మని తెల్పిరి.

తరువాత పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు అస్సెసరులకు కేసును క్లుప్తముగా తెల్పిరి. ఈ కేసులో కుట్రదారుడు ప్రధానమైన దరిరి. దొరతనమువారు నిర్ణయించిన రూల్సును ఉల్లంఘించుట యీ కేసులో ముఖ్య విషయమనిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున ముగ్గురు సాక్షులను నిన్న విచారించిరి. అందు యిద్దరు తమ స్వామినాథనుగారు జరిమానా విధించిరనియు, జరిమానాసొమ్మును వారికి స్వయముగా చెల్లించితిమనియు, వారు వారి సంతకము మీద అచ్చురసీదు యిచ్చిరనియు, యీ జరిమానా సొమ్ముల నిమిత్తము తిరిగి 1943 లో జప్తు వారంటులు వచ్చెననియు, అంతట రసీదులను జతపరచి స్పెషల్ డ్యూటీ సర్కిలు ఇన్‌స్పెక్టరుగారికి పిటీషనులను పంపుకొంటిమనియు వారు తెల్పిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున పబ్లికుప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారును, అసిస్టెంటు పబ్లికుప్రాసిక్యూటరు శ్రీ పి. వి. జి. భాస్కరమూర్తిగారును పనిచేయుచున్నారు.

శ్రీ స్వామినాథన్ గారిపక్షమున రాజమండ్రి న్యాయవాదులగు రావుబహద్దరు అవసరాల రామారావు, అవసరాల రంగారావు, మద్దూరి శివరామకృష్ణయ్య, మవరాసు న్యాయవాదులగు శ్రీ రావుబహద్దరు వి. టి. రంగస్వామి అయ్యంగారు పని చేయుచున్నారు.

రెండవ ముద్దాయిపక్షమున శ్రీయుతులగు పట్టాల కృష్ణారావు, సుర్రాల కృష్ణగార్లు పనిచేయుచున్నారు. (స్వ వి.)

రాజమండ్రిలో బియ్యము రేషనింగు

రాజమహేంద్రవరం, ఆగస్టు 8: కార్మికులకు, మూడుపూట్ల భోజనముచేయు బాలబాలికలకు బియ్యమురేషనింగు యీనెల్లు ఎక్కువచేయమని కోరుటకు ఆగస్టు 6 వ తేదీ శ్రీ రావుబహద్దరు అవసరాల రామారావుగారి అధ్యక్షతను విశేషలింగ పురమందిరములో బహిరంగసభ జరిగెను.

శ్రీయుతులగు పాలకోడేటి సూర్యప్రకాశరావు, మద్దూరి శివరామకృష్ణయ్య, వెన్నేటి సత్యనారాయణ, జి. యస్. బాలాజీదాసు, యం. శంకరం, మహీధర రామమోహన్‌రావుగార్లు సభలో ఉపన్యసించిరి

కార్మికులకు రోజుకి అర్ధశేరు గాక, మూడు పావుశేర్లు యిప్పించమనియు, బాలబాలికలకు పావుశేరుగాక అర్ధశేరు బియ్యము యిప్పించమనియు దొంతనము వారిని కోరుచు సభవారు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

ఈవిషయములో పనిచేయుటకు పట్టణ మొత్తముమీద ఒక సెంట్రలు కమిటీని ఏర్పాటుచేయుట కొక చిన్నకమిటీని సభవారు యేర్పాటుచేసిరి. ఈకమిటీలో రావుబహద్దరు అవసరాల రామారావు, మద్దూరి శివరామకృష్ణయ్య, పాలకోడేటి సూర్యప్రకాశరావు, జి. యస్. బాలాజీదాసు, చిలకమర్రి సత్యనారాయణాచార్యులుగార్లు సభ్యులు. ఈ కమిటీకి శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు కన్వీనరు.

భీమవరం దొమ్మికేసు

అపీలు నిరాకరింపబడుట

మదరాసు, ఆగస్టు 8: భీమవరంలో 1942 ఆగస్టునందు దొమ్మి జరిపిన స్పెషలు మేజస్ట్రేటుచే శిక్షింపబడిన భూపతిరాజు సుబ్బరాజు మరి ఆగురు దాఖలుచేసిన అపీలును నేడు హైకోర్టు న్యాయమూర్తులు కింగు, బెల్లుగార్లు త్రోసివేసిరి. ముద్దాయిలు భీమవరం శివరావుపేట వైల్వేస్టేషనలు తగులపెట్టుటయందు వాళ్లూనిరని కేసులో స్పెషలు మేజస్ట్రేటు తీర్పునిచ్చి జడ్జి ఖాయపరచెను. దానిపై అపీలు యిప్పుడు రద్దయినది.

శాస్త్రిగారి విజ్ఞప్తి

1-వ పేజీ తరువాయి

వచ్చినంతవరకూ సంతుకుంటూ, ఇంకా చెయ్యిజాపేవాళ్లెల్లాయినా తప్పదారిన పోయిగూడా 'త్రిప్రస్థా' అనిపిద్దామనే వారికి ఛాలబ్లేక్ జీవితం మంచి గుణపాఠం కాగలదు. పోనీ దారికివస్తాడేమో అనే ఆశకొద్దీ ఇంకా దగనారిపోవటం నైజగుణం. విపరీతమైన బౌద్ధార్యపుప్రభావం వుండకపోగు అది చివరకు భగ్నం గావటానికే తోడ్పడుతుంది. మమ్మల్ని విడగొట్టి తే చాలదు, మా కుతిండికూడా పెట్టే బాధ్యత మీదే అనే కేక అప్పుడే వినిపిస్తోంది. పిల్లాడు గుక్కపట్టితే తల్లే పాలివ్వాలి. లేదా కూలిచ్చి పాలిప్పించాలి. ఎరువు తెచ్చుకున్న గర్వంకొటుంబ విచ్ఛిత్తుకు తోడ్పడుతుంది కాని సామరస్యాని కెన్నడు దారి చెయ్యదు అంతర్జాతీయ సంఘం వారి ఎదుటకు రావటం, వారేదో తీర్పు ఇవ్వటం, దాని ఫలితం లేకపోవటం, తీర్పును తప్పించుకు ప్రవర్తించటం, అసంతృప్తి కలగటం, ఇల్లాంటి సందర్భాలు పదే పదే హెచ్చరించుకోగలరు. విభజన బీజం ముందు రానున్న అనేక తగవులకు మూలకారణం అవుతుంది. అప్పుడు భావితరాలవారు మన్ని దూషించి తీరుతారు. పూర్వ సంప్రదాయాలు, సనాతన పరాయణత్వాలనూ పరిపూర్ణ విశ్వాసంకలవా రవటంవల్ల మహాత్ముణ్ణి మన్నిస్తే మన్నిస్తారేమో కాని తోడుదొంగలను మటుకుపైకించరు.

తెలిసి, బుద్ధిపూర్వకంగా నాకలన్నీ విరుగు తొక్కటానికి పోనివ్వరు. కాని నాకు కనిపించేసత్యమే నాచేత ఈమాటలు పలికిస్తోంది. సుఖం పలకమంటే, అశుభం చెబుతా డేమని నన్ను కొందరు ఈసడించవచ్చు. అల్లాంటిదానికి నేను జంకను. నా విచారం ఒక్కటి - బ్రిటిషు భారాన్ని దింపుదామని బాధ్యత భుజాలపై వేసుకున్నవారు నమ్మి చెడినప్రజల నానాకష్టాల పాజ్జేయటమే గాక, ఆభారాన్ని దింపలేకపోయారే అని. బ్రిటిషుప్రభుత్వంవారి మనోగతంపూర్తిగా ఇంకా మనకు బోధపడలేదు. చర్చిలు గురుని ఆశీస్సులతో ఎమరీమహాశయుడు ఏమి అస్త్రాలు వదలుతాడో మనం చెప్పలేం. ఆ 'దౌష్ట్యం' వెల్లడవటంతోటే గాంధి-రాజాజీలు 'హాల్టోస్మి' 'హాల్టోస్మి' అనవచ్చు. విన్నవారు రక్షించలేక పోవచ్చు. రక్షించదలచినవారు చెవిని పెట్టకపోవచ్చు. వ్యక్తులను శిక్షించినట్లు దేశాలను విచారించి శిక్షించరు. కొంచెం చెయ్యి విదిపితన దౌదార్యానికి బ్రిటిషువారి తానే ముగ్ధుడవవచ్చు. ఇల్లాకొన్నాళ్లు కథ పాగాక వాడికి బోధపడవచ్చు. తోటి బ్రిటనులో ఎంత బలవంతుడైనా అందరి ప్రతినిధి కాదు వాడుచేసిన అన్యాయం ఒకనాటికి గాకపోయినా మరోనాడైనా విరగడవకతప్పదు.

విభజన విషం

క్రిప్సు ప్రతిపాదనల స్వీకరించమంటూ విభజనవిషాన్ని అనుపానంగా ఇచ్చి పంపారు. ఆ విషం వదలించుకున్నామా, అందులో స్వాతంత్ర్య సారాంశాన్ని జుర్రకోవచ్చు. బ్రిటనుతో తగతెంపులు చేసుకోవటానికి చర్చిలు కాదు, వాని తాతైనా భావిరాజ్యాంగంలో ఏర్పాటు లేకుండా చెయ్యలేడు. సంస్థానాధీశుల సందిగ్ధస్థితేమన్ని పట్టుకు వెనక్కి లాగుతోంది. ఈ మధ్యన నిజాంప్రభువు - బ్రిటనుతో తమకు గల ఒడంబడికలు అనశ్వరమైనవని చెప్పాడు. ఆయనమాట సంస్థానాధీశ్వరులందరి మనోగతంగాను అనుకోవచ్చు. అంటే సంస్థానాన్లో బ్రిటిషు సేనలు వుంటూ, బ్రిటిషు ఆధిపత్యం అవంచలంగా వెలుగుతూ, సంస్థానప్రజలనేగాక, ఇతరప్రాంతాల ప్రజలను వెరపిస్తూవుంటాయన్న మాట. ఆవిధంగా అయితే పలస రాజ్య పోరాటాన్ని, స్వాతంత్ర్యం గాని మనకు అక్కరనే లేదు. రాజ్యాంగం నడిపే యంత్రం లండను నుంచి ఢిల్లీకి రావాలి. అఖండ భారతవర్షానికే అది సాధ్యపడుతుందని సచివోత్తముడు ధైర్యంగా చాటుతున్నాడు.

నా కలవరపాటులో నే నెక్కడ నిలబడిందీ నాకు తెలియటం లేదు. కళ్లు కాస్తా పోయాక సూర్యుడికి సాష్టాంగప్రణామా లాచరించే అవివేకిపలె నేను వర్తిస్తున్నానా? లేక మొదటిబిడ్డను తన చేతుల్తో పాతిపెట్టే తల్లిలా నుంచున్నానా? భారతదేశం, తన చిరకాల అనుభవంవల్లా, పరిపక్వ విజ్ఞానంవల్లా, దాతృత్వంవల్లా, ఒకప్పుడు అఖిలప్రపంచమునందును అగ్రపీఠం వహించి సకల మానవకుటుంబితమై వర్ధిల్లిన ఆ భారతిమాత దివ్యవర్చనము చేసినవారు, దివ్య సాక్షాత్కారసాధనము పొందినవారూ వారుమాత్రమే నా హృదయవేదనను గ్రహింపగలరు. తదితరులకు నా హృదయ పరితాపము బోధపడదు.

మాచ్ ఘండు ప్రాజక్టు

కటకం, ఆగస్టు 8: మాచ్‌ఘండు ప్రాజక్టు గురించి జయపూరు మహారాజాగారు మదరాసు ప్రభుత్వంతో గావించుకొన్న ఒడంబడిక సక్రమమైనది కాదని, నదీజలంనుండి విద్యుచ్ఛక్తితీసే హక్కులు అమ్ముటకు జయపురం మహారాజుకు అధికారంలేదని బరిస్సా అడ్వొకేటుజనరలు బి. కె రాయిగారు బరిస్సా ప్రభుత్వానికి తెలిపినట్లుంది.

ఈ సీక్రటు గూర్చి చర్చలు మదరాసునుండి వచ్చిన ప్రభుత్వ ప్రతినిధులు ప్రిట్లీ, ప్లాటు, ఎస్. వై. కృష్ణస్వామిగార్లు బరిస్సా ప్రభుత్వమితో పూరీ ప్రభుత్వ మందిరమునందు జరుపుచున్నారు.

జయపూరు దివానుగారు కూడ యిందు నిమిత్తమయి రానున్నారు.

గాంధీ-ముస్లింఐక్యత జాతీయవారం

రేవల్లె, ఆగస్టు 8: ఈరోజు సాయంత్రం మునసబుకోర్టు ఎదుటగా కమ్యూనిస్టుసంఘ ఆధ్వర్యమున 'గాంధి-ముస్లిం' ఐక్యతను గురించి గొప్ప బహిరంగసభ జరుగబడినది. శ్రీయుతులు కామ్రేడ్ కంకంనేని వెంకట సుబ్బయ్య, మేపిదేవి గోపాలరావుగార్లు విపులముగా ఉపన్యాసములు యిచ్చిరి.

రేవల్లె, ఆగస్టు 8: ఈరోజు సాయంత్రము బీదవాణి శ్రీబాలకృష్ణా హైస్కూలు మేనేజరు శ్రీ బొలిశెట్టి గోపాలకృష్ణయ్యగారిచే నూతన గృహప్రవేశ సంతర్పణమున విరివిగా అన్నదానము చేయబడినది.

రెండవ రంగం

1 వ పేజీ తరువాయి

శేన్ దక్షిణ, ఆగ్నేయదిశలనా మిత్రసేనలు కొత్త ఘట్టానికి ఈ ఉదయం ప్రారంభించినవనీ, ఘోరమైన యుద్ధం సాగుతున్నదనీ జర్మను ప్రకటన కూడా అంగీకరిస్తున్నది. బ్రెస్టులా ఓరియంట్ ప్రాంతాలకు జర్మను శ్రేణులు మార్చబడినవట. అమెరికన్ సేనలు పురోగమిస్తున్నవనీ, లవాల్‌కు ఉత్తరంగా శత్రువొత్తిడి హెచ్చిందనీ కూడా జర్మనుప్రకటన తెలుపుతున్నది.

బిసెన్ హోవర్ కార్యాలయ ప్రకటన ఇలా తెలుపుతున్నది: "మోర్టైయిన్ మొదలు సోరుడివా వరకు జర్మనుసేనలు పెద్ద పెట్టున ముట్టడి ప్రారంభించినవి. మోర్టైయిను మూడు సార్లు చేతులు మారి చివరకు మిత్రసేనల వశమైంది."

అవ్రాంచెస్‌ను వశపరుచుకోడానికి జర్మనుసేనలు జరిపిన దాడి ఎంతో నేపు సాగలేదు. దాన్ని మిత్రసేనలు తరిమివేసినవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. ఈ ఎదురుదాడిలో పాల్గొన్న జర్మను పాంజెర్‌దళాలు చీలికలుగా, పీలికలుగా ఛిన్నాభిన్నం చేయబడినవి.

తెక్కలేన్న జర్మను టాంకులు శిథిలమైపోయినవి.

మోర్టైయిన్ వద్ద కవచదళాల సంఘర్షణలు ఇప్పటికీ సాగుతున్నవి. లా ఓరియంటుకు 5 మైళ్ల దూరంలోకి బ్రెస్టుకు 4 మైళ్లలోకి మిత్రసేనలు చేరగలిగినవి. ఓర్నినదిపై బ్రిటిషు బ్రిడ్జి హెడ్ విస్తరించబడింది, బ్రెస్టు, సెయింటుమాలోల చుట్టూ తీవ్రయుద్ధం సాగుతున్నది.

రెండు యుద్ధాలు

ఫ్రాన్సులో ప్రస్తుతం రెండు చోట్ల భీకరయుద్ధాలు జరుగుతున్నవి. మిత్రసేనలు ఫ్రాన్సులో దిగిన తర్వాత ఇంత తీవ్రమైన యుద్ధాలు జరగలేదనే చెప్పవచ్చునని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. ఉత్తర దిశన జర్మన్ శ్రేణిని ఛిన్నాభిన్నం చేయడానికి మిత్రసేనలు; పురోగమిస్తున్న మిత్రసేనలను పాయలు పాయలుగా విభజించడానికి జర్మన్ సేనాని ఫాన్‌క్లూగ్ ఈ సంఘర్షణలు సాగిస్తున్నారు.

అమెరికన్ అగ్రదళాలు ఎక్కడికి చేరబోతున్నవో జర్మనులు ఊహించలేకపోతున్నారు. అచిర కాలంలో నే లిమాన్స్ పట్టణం చేరవచ్చు. సెయింట్ మాలో బాహ్యప్రపంచంతో వేర్పడిపోయింది. నాంటిస్, సెయింట్ నాజీర్‌లోయర్ వద్ద సాగుతున్న యుద్ధగమన వార్తలు కొత్తవి కావు.

కేప్‌కు దక్షిణంగా బ్రిటిష్ కెనడియన్ సేనలు విజృంభించకపూర్వం 1000 మిత్రవిమానా

కోతలకు, గాయములకు, బొబ్బలకు, మూలవ్యాధికి, కీళ్లవాతమునకు
నెల్ వెల్సు
రోహన్ సాల్వు వాడుడు.
దంతవ్యాధులకు, చినుగ్లనుండి రక్తం కారుటకు, నెల్వెల్సు టూత్ పౌడర్ వాడుడు.
నెల్వెల్సు, మైసూరు.

ఇండియన్ "స్టార్లో" వజ్రములు
(రిజిష్టర్డు)
ఇంకా ఇతర వజ్రములుగూడ దొరకును.

	నైజు		తేట్లు		
¾ అండ్ 1	నైజు	100 రాళ్లు	45	0	0
½ అండ్ ¾	..	100 ..	35	0	0
2½ అండ్ 3	..	100 ..	30	0	0
4 అండ్ 5	..	100 ..	25	0	0
6 అండ్ 7	..	100 ..	20	0	0
8-9 అండ్ 10	..	100 ..	18	0	0
11 to 20	..	100 ..	17	0	0

ఒకశాంపిలు అర్థదుచేసి పత్రం చిక్కించుకొనుడు
వివరములకు:— యస్. జె. సుబ్రమణ్యశెట్టి,
షరాబు, నగలువ్యాపారి, పెద్దబజారు, తిరుచినాపల్లి.

ఈ చేతులు తరువాత ఎట్లుండును?

—"ముఖికి వలని అపాయమునుండి" బిడ్డ రక్షించ బడుట వరప్రసాదమువలె నున్నది"!
కొంతసేపు బురదలో బొమ్మలు చేయుట, మరికొంతసేపు నేలపై అంగడి పెట్టినట్లు యిత్యాది ఆటలవలన దానిచేతిలోని ముఖికి యెట్టిదని గాని అందులో ఎటువంటి క్రిములుండుననిగాని చెప్పుటకు వీలు లేదు. లైఫ్‌బాయ్ అలవాటుచేత బిడ్డ రక్షింపబడని యెడల అది యెట్టి ఆపదల పాలై యుండెడిదో చెప్ప తరముకాదు. కాని ప్రతి దినమును లైఫ్‌బాయ్ సబ్బుతో కడుగుకొనుట వలన ఆమె రక్షింపబడు చున్నది.
అమెయొక్క తల్లితండ్రులు లైఫ్‌బాయ్ సబ్బే కుటుంబముయొక్క ఆరోగ్యమునకును, సుఖమునకును కారణమని చెప్పెదరు. వారికి ముఖికిలో విషతుల్యమైన క్రిమి కీటకములున్నవని అవి సులభముగా రోగమునకు కారణమై దానిని వ్యాపింప జేయుననియు తెలియును. గాని తరుచుగా విషాపహారక లైఫ్‌బాయ్ సబ్బుతో కడుగుకొనిన యెడల బిడ్డలను ఇట్టి అపాయములనుండి అది కాపాడును. లైఫ్‌బాయ్ సబ్బుతో ఆరోగ్యమును కాపాడగల మూలవస్తువు గలదు — హిందూ దేశములోని యే యితర సబ్బు నందును యిది లేదు.
లైఫ్‌బాయ్
మంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది
ఇది మంచి అలవాటు
L. 50-169 TL
LEVER BROTHERS (INDIA) LIMITED

కస్తూరిబా నిధి

కృష్ణాజిల్లా కమిటీ

బెజవాడ, ఆగస్టు 7: కృష్ణాజిల్లా కస్తూరిబా నిధి వసూలు కమిటీసమావేశం పి. రాజగోపాలాచారిగారి రింటిలో జరిగెను. వసూలు పద్ధతినిసరించి చర్చించిరి. పదిగ్రామములలో ఇంటింటికి తిరిగి వసూలు చేయు పద్ధతి ఏర్పాటుచేసిరి. ఆంధ్రరాష్ట్ర కమిటీమీటింగు సెప్టెంబరు 19 వ తేదీన బెజవాడలో సమావేశమగును.

బెజవాడ హిందూమహాసభ

బెజవాడ, ఆగస్టు 7: స్థానిక హిందూ మహాసభకు బయన వీరరాఘవరావుగారు అధ్యక్షులుగా, కొంకిమల్ల నాగభూషణరావు, మాదేటి విశ్వేశ్వరరావుగుప్త, కొత్తూరి రాధాకృష్ణమూర్తి గుప్త, యర్రగాని అంకమ్మ, జి. అప్పలస్వామిగార్లు ఉపాధ్యక్షులుగా, పన్నిపులుగు సుబ్బారావు శ్రేష్ఠిగారు ప్రధాన కార్యదర్శిగా, ఆలపాటి రాధాకృష్ణమూర్తి గుప్త, కుప్పా లక్ష్మీనారాయణగార్లు సహాయ కార్యదర్శులుగా, ఎన్నుకోబడిరి. రాజాజీ సూచనలను ఖండించుతూ తీర్మానములు చేయబడెను.

తిలక్ వర్ధంత్యుత్సవం

వివిధ కేంద్రాలలో సభలు

కొణకంచి: గాంధిమైదానములో ఆగస్టు 1 వ తేదీన శ్రీ హోమోపతి డాక్టర్ చిర్రావూరి బ్రహ్మానందాచారిగారి అధ్యక్షతక్రింద తిలక్ మహాశయుని వర్ధంత్యుత్సవం జరిగెను.

శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్యశ్రేష్ఠి (నందిగామ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి) కోయ రంగనాయకులు, అనుముల రామగోవిందశర్మగార్లు, తిలక్ మహాశయుని జీవితమును గూర్చియు, నిర్మాణకార్యక్రమావశ్యకతను గూర్చియు, స్వరాజ్యసంపాదనావశ్యకతను గూర్చియు, శ్రీమాతా కస్తూరిబాయి గాంధి స్మారకనిధి వసూళ్లనుగూర్చియు ఉపన్యసించిన పిదప అధ్యక్షుని ఆంత్యోపన్యాసముతో సభ ముగింపబడెను.

కొంతమంది కస్తూరిబాయిగారి స్మారక నిధి టిక్కెట్లనుగూడ అచటనే దీసుకొనిరి. వందనములు తెల్పిన పిదప జయజయ ధ్వనులతో సభ ముగింపబడినది.

హైద్రాబాద్

ఈ 5 వ తేదీన మహారాష్ట్ర పరిషత్తు యొక్క నగరసంఘపక్షమున లోకమాన్య తిలకుజయంతి జరుపబడినది. పండిత నరేంద్రజీ శ్రీ రావి నారాయణరెడ్డి, ఆనందరావు వాగ్మారే, సిరాజల్ హసన్ తిర్మిజీ, బూర్గుల రామకృష్ణారావు మున్నగు వారలు లోకమాన్యుని జీవిత విశేషములనుగురించి ఆదర్శములను గురించి భారతజాతికి ఆయన గావించిన అమూల్య సేవను గురించి ఉపన్యసించిరి.

మహారాష్ట్ర పరిషత్తు తన కార్యక్రమముమ కొనసాగించుటకు రూ 40 వేల నిధి కొరకు విజ్ఞప్తి గావించినది. అందులో రు 8 వేలు నగరసంఘము వసూలు చేయవలసియున్నది.

కొల్లూరు

ఆగస్టు 1 వ తేదీన శ్రీ వి. రామమూర్తిగారి అధ్యక్షతను కొల్లూరు హైస్కూలు విద్యార్థులు సమావేశమయి శ్రీ లోకమాన్య బాలగంగాధర తిలక్ గారి ఆశయముల కోసం విద్యార్థులందరు పాటుపడుదుమని ప్రతిజ్ఞబూనుచు ఈ క్రింద తీర్మానం ఏకగ్రీవంగా చేశారు

"హిందూ ముస్లిం ఐక్యతకు, ప్రతిష్టంభనా పరిష్కారానికి గాంధీజీ చేయు కృషిని ప్రశంసిస్తూ గాంధీజీ, జిన్నాగారు సూచనలు జయప్రదముగా ముగియాలని కోరుచున్నాం."

గాంధిజీ సూచనలు

గాంధిజీ సూచనలకు బలపరుస్తూ నిడదవోలు, అట్లపాడు, సమిశ్రగూడెం, పెంట్రప్రగడ, పొన్నెగట్లు, పెదముత్తేవి, నరసాయపాలెం, చెరుకూరు, అలమూరు, ఓడూరు, పెనుమంట్ర, బట్లమునటూరు, ఇరగవరం, అముజూరు, మట్టాం, పల్లెకోన, కోనేటిపురం, ఆళ్లపాడు, పెదలింగాల, బుర్రకట్టూరు, గణపవరం, దేవాస్థానం, బూతిమిల్లిపాడు, పీమాపాలెం, గుడిమెళ్లంక, రామరాజులంక, మల్లవోలు, కష్టమన్నాడు, మస్తాబాద, పుడుపోతనట్టణం, కిరంగిపురం, లేపల్లె, నీలిన్నపేట (బెజవాడ) చేబ్రోలు, సూర్యారావుపేట, వన్నె, విరవ, శాకతిప్ప, రాయవరం, గురజాల, విద్యానగరపురం మున్నగు గ్రామములలో ఈ నెల 1 నుండి 8 వ తేదీలోపున జాతీయైక్యతావారము సందర్భములో జరుపబడిన బహిరంగసభలలో గాంధిజీ, రాజాజీ సూచనలను ఆమోదించుచూ, గాంధిజీ నాయకత్వమును బలపరచుచూ తీర్మానములు గావింపబడెను.

లివరెట్స్
పల్లు కనుపరుచు పేరాశ

ఏలూరు నీటి సప్లయి

అధ్వాన్నపు పరిస్థితులు

ఏలూరు, జూలై 29: ఈ మధ్య ఏలూరు నీటికుళాయిల ద్వారా, మామూలుగా సప్లయికాబడు వడపోసిన నీరు కాక, సరాసరి కాలువనీరే, అన్ని అపరిశుభ్రతలతోనూ, పురజనులకు సప్లయి చేయబడిన సందర్భమును గురించి, నిన్న జరిగిన ఏలూరు పురపాలకసంఘ సమావేశమందు సభ్యులచే ప్రశ్నపరంపరలు తురిపింపబడెను. సమావేశమునకు శ్రీ రా. సా. రామరాజు వెంకట్రావుగారధ్యక్షత వహించిరి.

నీటిసప్లయి సరిగా జరుగుటకు యంత్రపరికరము లన్నియూ యుండగా, మధ్య 2 రోజులు, సరాసరి కాలువనీరే పంపుల ద్వారా సప్లయి చేయబడుటయు, ఆ నీటియందు జలచరములు కూడ నండుటయూ, మిక్కిలి శోచనీయమనియు, ఈ దురవస్థకు బాధ్యులైన అధికారులపై తగుచర్య తీసికొనవలె ననియు, సభ్యులు తరువాత సభ్యుడు, ఈ విషయం అజెండాలో లేనప్పటికీ, ఉద్రేకములో వైస్ చైర్మెనుగారిని కోరిరి. అదియుకాక, ఈమధ్య సప్లయి చేయబడుచున్న నీరు కూడ పూర్తిగా వడపోత కాకుండ సప్లయి చేయబడుచున్నదనియు, 27 వ తేదీని అసలు పట్టణమునకు నీరే సప్లయి కాబడలేదనియు, నీటిసప్లయిపరిస్థితి ఈ పట్టణంలో చాలా అధ్వాన్నంగా ఉందనీ, సభ్యులు ఫిర్యాదుచేసిరి.

దానిపై వైస్ చైర్మెనుగారికోసం కవైని, కమీషనరుగారు జవాబిచ్చుచూ, సభ్యుల ఫిర్యాదులు సకారణములనియు, అందుకు బాధ్యులైనవారెవరో విచారణ జరుగుచున్నదనియూ, విచారణ పూర్తిగా జరిగిన పిమ్మట వివరములు తెలుపబడు ననియు, ఎర్రనీటిని విరుచుటకు కావలసిన పటికపొడి తగినంత లేకపోవుటచే, జాగ్రతగా వాడుచున్నామనియూ, స్టాకు కొరకు, గవర్నమెంటు అనుమతికొరకు టెలిగ్రాము లిచ్చుచున్నప్పటికీ, యింతవరకూ రాలేదనియు, 27 వ తేదీ నీటిసప్లయి చెడిపోవుటకు కారణం, ఇదివరలో శెలవు మీదనున్న సూపర్వయిజరుగారు మరల చార్జీ తీసికొనుటలో, అదివరకున్న లోపములను వారొక్కమారు సరిచేయలేకపోవుటయై యుండవచ్చుననియు తెల్పిరి.

(స్వ వి)

చీరాల

సూలుమార్కెటు

దొంగమార్కెట్టు నిర్మూలనమునకు అధికారివర్య

చీరాల, ఆగస్టు 5: చీరాలలో సూలు దొంగమార్కెట్టులోనికి పోకుండ సక్రమముగా నేతనేయు వారికి అందుబాటు చేయుటకుగాను, ఈవూరి టెక్సటైలు కంట్రోలు ఆఫీసరు శ్రీయుత పి. వి. సుబ్బయ్యగారు వర్తకులకు ఒక ఫర్మానా జారీ చేసినారు. ఆ ఫర్మానాప్రకారం ఏ సూలు హోల్‌సేల్ వర్తకుడుగాని రిటైలు వర్తకుడుగాని తమకు తెలియకుండా తమ ఉత్తరువులేకుండా తనవద్ద ఉన్న సరుకుగాని యికముందు రాబోయే సరుకుగాని అమ్మరూడదు. వచ్చిన సరుకు ఆఫీసరుగారు చెప్పిన రీతుల్లో, చేనేతవారికే అమ్మవలెనట

వార్షికోత్సవం

చుట్టుగుంటి, ఆగస్టు 6:—స్థానిక యువజనసంఘ పరనాలయ నవమ వార్షికోత్సవం శ్రీ కొల్లా కాశీవిశ్వనాథ గుప్త (అఖిలభారత ఆర్య వైశ్య యువజనసంఘాధ్యక్షులు) గారి అధ్యక్షతను జరిగినది. శ్రీ గుప్తగారు పరనాలయ భవన శంఖుస్థాపనోత్సవమును జరిపిన పిమ్మట గ్రంథాలయముల ఆవశ్యకతను గురించి ప్రసంగించిరి. వేటుల సూర్యనారాయణశర్మగారు తమ యమద్రిత్మగంధ మహ 'నరేంద్రుడు' అను కావ్యంలోని కొన్ని రసవత్తర ఘట్టములను, బుర్రకథగా వ్రాసిన కొకరపర్రు గ్రామచరిత్రను చదివి వినిపించిరి. నందివాడ వెంకటరత్నంగారు కొన్ని పద్యముల చదివిరి. తెంగిరాల సుబ్రహ్మణ్యంగారు గ్రంథాలయముల ఉపయోగము గురించి ప్రసంగించిరి. ఏటూరి సత్యనారాయణ, ఆలపాటి రత్నసభాపతిగార్ల గానప్రదర్శనముతో సభ ముగిసింది.

అనంతవరములో సభ

రేపల్లె, ఆగస్టు 3:— ఈ రోజుననే అనంతవరం గ్రామములో కుప్రా వెంకటరమణయ్యగారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరుపబడినది. అధ్యక్షులు, రాజగోపాలాచారిగారి ప్రతిపాదనలను గాంధిగారు అంగీకరించి, జిన్నాగారికి పుత్తరం వ్రాసినందుకు ఉత్సాహాన్ని వెలిబుచ్చుచూ, నెటనే గాంధీజీ, జిన్నాకలుసుకొని సంప్రతింపులు సాగించి, కాంగ్రెస్ లీగు ఐక్యతి సాధించి జాతీయప్రభుత్వం సాధించాలని కోరుచూ గాంధి, జిన్నాగార్లకు తీర్మానములు పంపినారు.

గుంటూరు మెడికల్ కౌన్సిల్

కలనల శాస్త్రిగారికి విందు

గుంటూరు, ఆగస్టు 7: నిన్న సాయంకాలము హిందూ కళాశాల భవనములో గుంటూరు మెడికలు సంఘము (అఖిలభారత మెడికల్ సంఘపుశాఖ) వారు, అఖిలభారత మెడికల్ సంఘపు ఉపాధ్యక్షులైన లెఫ్టినెంటు కర్నలు టి. శంకరశాస్త్రిగారికి టేనీటివిందు దొసంగిరి. తదనంతరము శివశంకరశాస్త్రిగారు యుద్ధములో తమ అనుభవములను గూర్చి చెప్పారు.

దీనికిపూర్వము అఖిలభారత మెడికల్ సంఘపు శాఖలలో సభ్యులుగా ప్రభుత్వపు వైద్యు లుండరాదను విషయమునుగూర్చి, అఖిలభారత మెడికల్ సంఘము మద్రాసులో సమావేశమై సెప్టెంబరులో ఆలోచించి, ప్రభుత్వమును తమ ఉత్తరువును ఉపసంహరించుకొనునట్లు చేసెదరని చెప్పారు.

ప్రస్తుత యుద్ధములో తమ అనుభవములనుగూర్చి చెప్పుచు, 1914 సం॥ యుద్ధమునకు ప్రస్తుతము జరుగుచున్న యుద్ధమునకు చాల భేదమున్నదనియు, మిలిటరీ శాస్త్రి మేగాక, వైద్యశాస్త్రము కూడ చాల అభివృద్ధి చెందినదనియు, యుద్ధములో పనిచేసిన డాక్టర్ యేనిధముగా తన అనుభవము యుద్ధానంతరము ప్రజాసేవకు వినియోగించవచ్చునని చెప్పారు.

యుద్ధములో పనిచేసిన డాక్టర్లకు జాతీయభావములేర్పడి, కులతత్వములు, భిన్నాభిప్రాయములు నశించును. డాక్టర్లు తప్పక యుద్ధములో చేరి తమ జ్ఞానమును వృద్ధిచేసుకోవలెనని కోరారు.

డా॥ వి. వి. హనుమంతరావు, కార్యదర్శి, మద్రాసు ప్రభుత్వమువారు తమకు ఇండియన్ మెడికల్ సంఘపు విషయమును గూర్చి జరిగిన సంప్రతింపులను గూర్చి వివరీకరించి చెప్పారు. యేరిధముగానైన మద్రాసు ప్రభుత్వము తమ ఉత్తరువును ఉపసంహరించుకొను మార్గము చూడవలెనని కోరారు.

డా॥ రామకామతు మద్రాసు మెడికల్ సంఘమునకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డందుకు ఈ సంఘపువారు వారిని అభినందించారు.

డా॥ టి. చిదానందం, పి. హరిబాబులరావు, మద్రాసులో జరుగు, ఇండియన్ మెడికల్ సంఘపుసమావేశమునకు హాజరగుటకు ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు.

మంజీరా ప్రాజెక్టు

హైద్రాబాద్, ఆగస్టు 4: కామారెడ్డికి 18 మైళ్ల దూరములోను కూడలేరు మంజీరా ఉపనదిలో పడుచోట 10,900 అడుగుల పొడవుగల అడ్డకట్టను కట్టుటకు నిజాం ప్రభుత్వమువారు రు. 35,50,000 మంజూరు చేసిరి. దీనివల్ల 38,308 వేల ఎకరముల భూమి సాగుబడిలోనికి రాగలదు. మొట్టమొదట అందులో 17,680 ఎకరములు తడిసాగుబడిచేయబడుటకు వీలగును. దీనివల్ల ఆస్థలమునకు చుట్టుపట్లగల ఎనిమిది గ్రామములు (3,510 ఎకరముల భూమి) చెరువుగానగును. యీ చెరువునుండి త్రవ్వబడు కాలువ 17 మైళ్ల పొడుగుండగలదు. దీనినుండి యింకొక కాలువను త్రవ్వి దానిని ముల్లారెడ్డిపేట చెరువులో పడునట్లుచేసి దానినుండి 1400 అశ్వశక్తుల ఎలక్ట్రిసిటీని ఉత్పత్తిచేయు స్కీము యింకొకటి కలదు దానికి రు. 45 లక్షలు ఖర్చు అగును. కాని అది యిప్పటికి ఆపుచేయబడినది.

భిక్షలు నిరాకరించుటకు యేర్పడిన ఆర్యవైశ్యసభ

నర్సరావుపేట, జూలై 31: ఇడేపల్లి కూని వెట్టి లక్ష్మయ్యగారి సత్రములో శ్రీనాగసరపు కృష్ణమూర్తిగారి అధ్యక్షతక్రింద బహిరంగ సభ జరుపబడినది ఈ సభకు పురూరు రెండువందలమంది వైశ్యులు హాజరైరి. బెజవాడ వాస్తవ్యులు శ్రీ తూనుగుంట రామస్వామి గుప్త, (జిల్లాకోర్టు వకీలు) మద్ది వెంకటసుబ్బయ్య, డక్కాను వైశ్యపత్రిక సంపాదకులు శ్రీ పి. సుబ్బరాయగుప్త మొదలగు పెద్దలు యిందు పాల్గొనిరి.

మొదట శ్రీరామస్వామిగుప్తగారు మాట్లాడుచూ శ్రీ శృంగేరీ పీఠాధిపతులు పనక కొన్ని సంవత్సరముల క్రితము వ్రాసిన వైశ్యవేదోక్త క్రియావిచార వ్యవస్థయను గ్రంథమున చతుర్వర్ణములలో 2 వ వారును, 3 వ వర్గమువారును యిప్పుడు లేరనియు, మొదటివారును, 4 వ వారును మాత్రమే వున్నారనియు, పీఠాధిపతుల లక్షణములను, వారి ధర్మములను గురించియు, మఠాధిపతులు తమ ధర్మమును సరిగా నిర్వర్తించుచూ హిందూ సంఘాభివృద్ధికొరకు పాటుపడకపోవుటచే యీనాడు హింగువులు ప్రతిసంవత్సరము అనేకవేలమంది యితర మతమును స్వీకరించు దురవస్థ పాలైనదనియు మొదలు అనేక విషయములను తెలిపిరి.

ఇండియా టీ అభివృద్ధి

ఇండియా స్వంతం చేసి కొంటుంది
ఏడాది యేడాదికి ఇండియాలో టీ త్రాగేవారిసంఖ్య వృద్ధిబొందుతూవుంది. టీ వాడుక పరిశోధ్ల పొసులపరకు పెరిగి యింకా వృద్ధిబొందుతూవుంది. నలభైకోట్ల అశేష దారద్రప్రజానీకములోను దానివృద్ధికి పరిమితిలేని అవకాశం యెంతోవున్నది. దానిఉన్నతి యెంతపరకు వృద్ధిబొందుతుందో యెవరు చెప్పగలరు! జాతీయపరిశ్రమగను, జాతీయపానీయముగను టీ దేశమంతటా మంచిఅనుకూలతను గడించింది. టీ త్రాగుటను విడువకండి. దీనినిమించిన పానీయము మరొకటి ప్రపంచములో లేదు.


"ఇండియా టీ సగతి" అనే పేరుగల పుస్తకం మీరు చదివితే పురాణప్రసిద్ధభారత శిల్పకళ, పానీయము యొక్క క్రమబద్ధమైనకథ అంతాబాగా బోధపడుతుంది. మీవిజ్ఞాపనను కత్తరించి, మీపేరు, చిరునామావిషయాలలో పూరించి, పిమీషనర్ పాత్ ఇండియా, ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డు, పోస్టుబాక్స్ నంబరు 2172, కలకత్తాకు పంపితే మీ రీపిన్న పుస్తకమును ఉచితముగ పొందగలరు.
ఇండియా టీ
ప్రపంచమంతటికి ప్రముఖ పానీయము
ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది.
IK 189

ఇండియా టీలలో అత్యుత్తమము

లిప్టన్స్
టీగర్ల్
LTK 81 G

నాణ్యమే యెప్పుడు ప్రధానమైనది


టోష్ టీ
A. TOSH & SONS CALCUTTA
ఏజంట్లు:— దాల్మియా ట్రేడింగ్ యేజన్సీ,
23, సైనియప్పనాయకన్ వీధి, మద్రాసు.

అగ్ని, మోటారుకారు భీమాకు
యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.
టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

'పిఎస్‌జి' కేన్ మిల్లు



అమర్చుకొని రసమునరతయు పిండుకొనుడు.

'పిఎస్‌జి' కేన్‌మిల్లులు వృథాగా నిర్మింపబడినవి. ఎక్కువ సామర్థ్యముతో పని చేయును.

జంతువులచేత లాగించుటకును, కాల్టుతో నడిపించుటకు అనువుగా నుండునట్లు సప్లయి చేయబడును.

వివరములకు:—

పి. ఎస్. జి. సి. ఐ.
ఇన్‌స్టిట్యూట్,
కోయంబత్తూరు.

ఘనసారచందిని

ఎర్రపు, పసిమి, తెలుపుగల శగలు, మూత్రపుమంట, స్త్రీలకునుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందినిఅత్తరువహాశెట్టు రు2-4. పోస్టేజి రు0-10-0.

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, షెరిదేవి, నెల్లూరుజిల్లా.

ప్రత్యేకమైన డైమండ్ సోప్

చెన్నిస్ వజ్రములు

ఉన్నతమైన తయారీంపు.

యిన్ పెండర్స్:
చెన్ని రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

డైమండ్ అద్దకం రంగులు

మీ యింటివద్దనే గుడ్డలకు 11 రకాలు పక్కారంగులతో అద్దకం చేసుకోవచ్చును. ప్రతిచోట దొరకును.

అన్ని పట్టణాల్లో యేజంట్లు కావాలి.

Diamond Soap Co., Bombay 4.

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుడు

"నివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యింతనెరసినా నరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 నంబరములకు పైగా డాక్టర్లచే వాడబడి పరిపాలనచేయబడినది. రంగువేయడం మాని పెయ్యండి. నేటినుంచే నివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, వైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

చెన్నపురిలో తెలుగు బోధనభాష కావలెను

మద్రాసు, ఆగస్టు 8: చెన్నపట్నంలో తెలుగు బిడ్డల విద్యాభ్యాసానికిగల ఆటంకాన్ని తొలగింపజేయడం నగరంలోని ఆంధ్రులందరి ప్రధానకర్తవ్యమని సోమవారం ఆంధ్రవాఙ్మయసమితి (లయోలా కాలేజీ చెన్నపురి) ఆరంభోపన్యాసంలో ఆంధ్రపత్రిక సహాయసంపాదకులు శ్రీ చుండి జగన్నాథంగారు హెచ్చరించిరి. సభకు అడ్వకేట్ జనరల్ శ్రీ పి. వి. రాజమన్నార్ గారు అధ్యక్షత వహించిరి. ప్రిన్సిపాల్ ఫాదర్ డి సౌజా గారు అధ్యక్షులను, ఉపన్యాసకులను సభవారి కెఱుకపఱచిరి.

మద్రాసులో తెలుగువారి భాషావిషయిక దుస్థితిని వివరించి నగరంలోని అన్ని పాఠశాలలలోను తెలుగు బోధనభాష (మీడియం) గా ప్రవేశపెట్టినంతవరకు అహర్నిశం యీక కృషిసాగవలెనని ఉపన్యాసకు లుద్బోధించిరి తమ్ము తా మెరిగి తెనుగుతన మలవఱచుకొని సగర్వులై 'పారసీకన్న శ్రావ్యములు పల్లకోయిలమై సుధారసం బూరెడు తెనుంగు'నుడికారపు సొంపును గ్రహించి, ఆంధ్రభాషా మతల్లికి ఇతోధికంగా సేవచేయడమే తెలుగువిద్యాధికుల ధర్మమని ఉపన్యాసకులు తెలియజేసిరి. ఆంగ్లభాష, ఇరుగుపొరుగు దేశభాషలు సమృద్ధిపొందినరీతిని వర్ణించి, తద్విపరీతంగా మాతృభాషపై మమతగల్గి బుద్ధిమంతులైన ఆంధ్రవిద్యాధికులు మాతృభాషాభివృద్ధి చేతనుగాక యని ఉపన్యాసకు లాక్షేపించిరి.

పిదప అధ్యక్షులు శ్రీ రాజమన్నార్ గారు మాట్లాడుతూ కొలానుగుణంగా భాషకూడా సవరింపు కావలెనని సూచించిరి. భాషారాజ్యంలో బహిష్కారం కూడదని వారిమతం. తొలుత పత్రికను ఇదివరలో నడుపు బూనిన సందర్భంలో శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి గారితో సంప్రదించగా, ఆంధ్ర విశ్వకళాపరిషద్వ్యక్తులు పైనూ క్తిని రాజమన్నారుగారికి తెలియజేసిరట.

మరియు, శ్రీ రాజమన్నారుగారి విధముగా విద్యార్థులకు హితవొసంగిరి. "మీరు నలుగురూకలుసుకొన్నపుడు, తెలుగులోనే పలకరించుకోండి. మీ తలిదండ్రులకు, అన్నదమ్ములకు, అక్కచెల్లెండ్రకు, (ప్రేయసులకు,) భార్యలకు లేఖలు తెలుగులోనే వ్రాయండి. ఇది అలవరచుకోడం చాల ముఖ్యం".

వందనసమర్పణతో సభ ముగిసినది

కొట్టులోబల్బులు పట్టుకుపోయారు

బ్రాడ్వేలో శివజీ కంపెనీవారు ఫ్యూజులు, ఎలెక్ట్రిక్ బల్బులు అమ్మటంలేదని సివిల్ సప్లయిశాఖవారికి కంప్లెయింట్లురాగా సివిల్‌సప్లయిల డెప్యూటీ కమిషనరు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్లు కలసి ఆగస్టు 8 వ తేదీన కొట్టును శోధించారు. జపాన్ ఈగిల్ ఫ్యాన్కులు 20 డజన్లు నాన్గుపెట్టెలు 7 జపాను బల్బుల పెట్టెలు, 1500 ఎలెక్ట్రిక్ బల్బులు డిజ్జ్ లాంతర్లూ ఇతర వస్తువులు పశపరచుకున్నారు. అధిక లాభాల నిమిత్త నిరోధ ఆర్డినెన్స క్రింద ఈ చర్య గైకొనబడినది.

ఎస్. ఐ. ఆర్.

మదరాసులో జర్నిటవుసందు ఎస్. ఐ. ఆర్. రైల్వే టికెట్లమ్మే కార్యాలయం స్థాపించుటవలన ఆనవసరమైన ప్రయాణాలను ప్రోత్సాహించుట యనను కారణమున అనుచిత ఎస్. ఐ. ఆర్ సలహాసంఘంవారు వదలుకొనిరి

మదరాసు కార్పొరేషను

ఉపాధ్యాయులకు కరువుభత్యాలు

మదరాసు, ఆగస్టు 9: మదరాసు కార్పొరేషను సూచనలకు ప్రభుత్వంవారు ఆమోదించగానే, గడచిన నెలలకు గూడ కార్పొరేషను ఉద్యోగులకు కరువుభత్యాలు ఒసంగబడునని మేయరు నియంతల్లాగారు, నిన్న సాయంకాలం కార్పొరేషను సభలో చెప్పిరి.

పబ్లికు మరుగుదొడ్లకు తలుపు తీసివేసి, కాపలా ఉన్న పనివారిని పనిలో నుండి తొలగించాలని కమిషనరు ఉత్తరువు నిచ్చిరి. అట్లా చేయరాదని దామోదరంనాయుడుగారొక తీర్మానం ప్రతిపాదించిరి తలుపులు లేకున్నచో దొంగలు యితర సామానులు కూడ తీసుకుంటారని చెప్పిరి కాపలావారు ఎప్పుడూ వుండడంలేదనియూ, ఎప్పుడు తెరిచివుండాలని నిశ్చయించినవారికి తోడనవుడు తాళం వేసుకపోతున్నారనియూ, అందుచే ప్రజల కవి ఉపయోగపడ లేదనియూ, కమిషనరు తెలిపెను.

దామోదరంనాయుడుగారు తీర్మానం ఉపసంహరించుకో నందున, ఓటునకు పెట్టగా అంగీకరించబడెను.

మూడు బళంలో 32 గ్రౌండులు మద్రాసు సేవాసదనానికి గ్రౌండు రూ 400 చొప్పున అమ్ముటకు తీర్మానించబడెను. తక్కవకి అమ్మమని తీర్మానాలు ఓడిపోయినవి.

ఊరిలో దీపాలుముసుగులు తీసేసి, నియమాలు సడలించాలని ప్రభుత్వం వారిని కోరుచు తీర్మానించబడెను.

హెడ్‌మాస్టరుల విన్నపం

హెడ్‌మాస్టరులసంఘం తరఫున కె. కుప్పెల్ల జాకోబు, కె. హనుమంతరావు, సర్ సర్వస్వతి మున్నుసువారు విద్యాశాఖ డైరక్టరు సర్ స్టాన్లీగారివద్దకు రాయబారం చెప్పి పేపరు కంట్రోలు ఆర్డరు వలన స్కూల్సులో కలిగిన యిబ్బందులు, ఉపాధ్యాయులకు కరువుభత్యాలు, విద్యార్థులసంఖ్య ఎక్కువనుట మున్నగు విషయాలగూర్చి విన్నవించిరి.

సర్ స్టాన్లీగారు సానుభూతితో విని, ఎయిడెడ్ స్కూల్సులో ఉపాధ్యాయులకు కరువుభత్యాలు ఎక్కువచేయించుట గూర్చి, వై. ఎం. సి. ఎ. లో కసరత్తు యినింగుఅయే ఉపాధ్యాయులకు జీతాలు గూర్చి, ఆలోచించెదమనిరి. తగిన అర్హతలేని ఉపాధ్యాయులను యుద్ధకాలంలో మాత్రం ఉద్యోగంలో నియమించుటకు అనుమతించెదమనిరి.

యోగబలప్రదర్శనం

మద్రాసు, ఆగస్టు 8: నిన్నసాయంత్రము మద్రాసు సెంట్రల్ వై. యం. సి. ఎ. హాలులో మద్రాసు మేయరు నయనాముల్లాగారి అధ్యక్షతనఇండియన్ టాల్జాన్ ప్రొఫెసర్ డి. రాజగోపాల్ గారి చే యోగబలప్రదర్శనం జరుపబడెను.

ప్రదర్శనములో ఆసనాలు మట్రియల్, అనగా ఇరువదిరెండు అడుగుల గుడ్డను మ్రింగి మరల బైటికితీయుట నాల్గు గ్లాసుల నీరుత్రాగి బైటికితీయుట, సన్నని నూలుత్రాడు ముక్కు రంధ్రములోనుంచి లోపలికి పోనిచ్చి నోటిలోనుండా బైటికి తీయుట మొదలగునవి చేయబడెను. ఛాతీకి గొలుసు కట్టి ఛాతీని పెంచి త్రెంచుట, కుక్కగొలుసును చేతులతో త్రెంచుట, చీట్లపేకను పెట్టితో సహా సగముగాను, నాల్గు భాగములుగాను చించుట, పెద్ద లావాటి ఇనుప గొలుసు నడుముకు కట్టుకుని కాళ్ళతో త్రెంచుట, కంచరములను పెంచి నాట్య మాడించుట, పెద్ద రెండెడ్ల బండిని వీపుమీద పేసుకుని నడచుట మొదలగునవి ప్రదర్శించబడెను.

దేశీ, విదేశీ వ్యాయామముల వలన కలుగు ఫలితాలను, ఆసనాలు చేయుటచే ఏయే అవయవాలు ఆరోగ్యముగా నుండునో, ఆసనాలచేత జబ్బులు ఏవిధముగా నివర్తించగలవో అన్నీ విపులముగా ప్రొఫెసరుగారు వివరించిరి.

మేయరుగారు గోపాల్ గారి బల ప్రదర్శనమును ప్రశంసించి గోపాల్ గారికి ఉద్యోగము చేయవలెనని వాంఛయుంటే కార్పొరేషన్ విద్యావిధానములో అవకాశము కల్పించెదమనిరి.

కొత్త అడ్వకేట్లు

మదరాసు, ఆగస్టు 7: శ్రీయుతులు కంచి భట్ట కృష్ణమూర్తి, కే. వైదీశ్వరన్, ఏ. యస్. రంగస్వామి, యం. కే నేతుమాధవన్, ఆర్. చల్లం, యం. హరినారాయణ, ఆర్. కణ్ణుస్వామి, డి. సి. కృష్ణమూర్తి, యస్. రాజగోపాలన్, పి. రామిరెడ్డిగార్లు యీ దినం హైకోర్టులో కొత్త అడ్వకేట్లుగా చేర్చుకోబడ్డారు.

మదరాసులో నుండుల దుకాణముల సంఘమువారు తమ దుకాణములను శెలవు దినములలో మధ్యాహ్నం 1½ గంటల వరకున్ను, యితర రోజులలో ఉదయం 9-30 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు తెరచి యుంచుటకు తీర్మానించబడెను.

మదరాసు ప్రభుత్వ ఋణం

మదరాసు ప్రభుత్వంవారు యీ నెల 15 వ తేదీన నూటికి 8 చొప్పున సాలు వడ్డీగల ఋణపత్రములను రు 100 పత్రం రు 100 విలువకే విక్రయించదలచిరి. మొత్తం రు 110 వసూలు చేయుదురు. 1958 ఆగస్టులో తీర్చివేయబడును. ఈ మొత్తం 1997 కి పూర్వం కేంద్ర ప్రభుత్వంవద్ద తెచ్చిన ఋణములు కొంత తీర్చివేయుటకు వినియోగించబడును

మదరాసుప్రభుత్వంవారి ఆదాయమే దీనికి హామీగా నుండును. రాష్ట్రానికి సాలీనా రూ 30 కోట్లు ఆదాయంగలదు. 1930-31, 1936-37 లో తప్ప తక్కిన అన్నేండు ఆదాయం మిగులుచునేయుండి. 1942-43 రు 175-3-6 లక్షలు మిగులుగలదు. 1943-44 నికర లెక్కలలో గూడ మిగులు అగపడుచున్నది. 1944-45 అంచనాలలో రూ 554.77 లక్షలు మిగులు గలదు.

ప్రభుత్వంవారు కేంద్ర ప్రభుత్వమునుండి తెచ్చిన ఋణం రూ 464.54 లక్షలు గలదు. అది ఆరేసినెలలకు కొంత తీర్చివేయబడుచున్నది. ఇపుడు రూ 25½ లక్షలు బాకీ వుంది దానికి వడ్డీ 4½% ప్రావిడెంటు ఫండు ఋణాల వడ్డీ క్రింద సాలీనా రూ 17¾ లక్షలు తీర్చవలె.

స్థానిక సంస్థలకు, లాభదాయక మగు పెట్టుబడులకుగాను చేసిన ఋణం 753.72 లక్షల క్రింద సాలీనా రూ 67½ లక్షలు తీరుస్తున్నారు.

కనుక వడ్డీ యిచ్చుకోవలసిన ఋణాలు రూ. 17 కోట్లు గలవు. యిది సాలు రాబడిలో సగానికి కొంచెం యెక్కువ. దీని వడ్డీక్రింద యిస్తున్నది రు. 75 లక్షలు మాత్రం. అనగా సాలు రాబడిలో 100 కి 2½ చొప్పున.

1944 మార్చి 31 నాటికి ప్రభుత్వంవారి మొత్తం బాకీలు రూ 32 కోట్లు. వారి ఆస్తులు రూ 37½ కోట్లు. ఈ ఆస్తులలో ఎక్కువ లాభాలు వచ్చే పెట్టుబడులు స్కీములుగలవు. ఇవిగాక ప్రభుత్వంవారి. అనేక భవనాలు అడవులు రాధారీలు విలువయినవి గలవు.

టాగోర్ వర్ధంతి

చెన్నపట్నం: శ్రీమతి అమ్ము స్వామినాథన్ గారి అధ్యక్షతన టాగోర్ వర్ధంతి సభ మంగళవారం సాయంత్రం గోఖలేహాలులో దిగ్విజయంగా జరిగింది. శ్రీ చెగ్రాయర్, జనార్దనం, రమేష్, ద్రవ్యం, శ్రీమతి కృష్ణాబాయ్ నింబ్‌కర్ గారలు టాగోర్ జీవిత విశేషములనుగుఱించి ఉపన్యసించారు. దేశదాస్య విమోచనం కొఱకై టాగోర్ తపించెననీ, అందుకై మనమూ అహర్నిశం కృషిచేయడంలోనే, సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించేవరకు పోరాడుచూ వుండడం ద్వారానే టాగోర్ స్మృతిని మనం గౌరవించినవారమగుదుమని శ్రీ ద్రవ్యంగారు తెలియజేశారు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 9

పేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్కువతూగి గర్భంగుంది) క్రొత్తరకం పెసినవస్తు రికార్డు 71-10-0 72-0-0 పేరుపెనగమూడె (ఇంగ్లీషు కొండి 500 పౌను గంది) 1 కి చెక్కురకం 165-0-0 ఎక్కువెల్లర్ పేల్చుటాన్ కోవహా 167-0-0 168-0-0 పెంకాయమూడె 38 పౌనుగంది బ్రా 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (ఏలేసు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొబ్బరిచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ రిలెవరి) ఎక్కువెల్లరు వర్ ఇంగ్లీషు కొండి 500 పౌనుగంది 11 వ రకం 195-0-0

దక్కెర: కాన్పూరు 47-5-6. 47-6-9. బంగారు, వెండి: వరకము 1 కి (ఎల్లరదర) 51-10-0 పెట్టాబంగారు తులం 75-9-0: పీసువెండి తులము 100 కి (రెడి) 133-0-0 తులంవెండి 1 కి 1-6-0.

పేల్చుటాకు. ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఆగస్టు 8:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21.07/21.07: డిసెంబరు 20.87/20.89 జనవరి 20.80 / 20.80 మార్చి 20.67 / 20.67 మే 20.47/20.47 జూలై 20.26/20.26 మిడ్లింగ్ హోదరు 21-82

అక్టోబరు	(గరిష్ఠధర)	21.07
	(కనిష్ఠధర)	20.94

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం	21.02
నిన్న ..	21.07
నేటి ముగింపు వెం	21.03
నిన్న ..	21.01

మదరాసు రేడియో

ఆగస్టు 10 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 ఏ. బి. వెంకటస్వామినాయుడు (ఫిడేలు) మ॥ 1-0 యస్. శ్రీనివాసరావు. మ॥ 1.40; 2-30 రికార్డులు. 3-0 హైస్కూళ్ళకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 10-0 బాలా పద్మనాభన్. సా॥ 7.0; రా॥ 8-6 సి. కృష్ణవేణి. 8-30 రికార్డులు. 8-45 సంగీతమున సాహిత్యప్రాధాన్యం. 9-30 బి. బి. సి. వార్తలు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 నేటివిశేషము. (శ్రీ జి. హరిసర్వోత్తమ రావు చే తెలుగు ప్రసంగం.) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మౌంట్ రోడు. వెల్లింగ్టన్ ఫోన్: 2394.

రాజా (హిందీ)

రోజూ 2 ఆటలు
సాయంత్రం 6-30, రాత్రి 9-30.
శుక్ర, శని, ఆదివారాలలో
మధ్యాహ్నం 3-30 గం॥లకు మ్యాటినీలు.

ద్వాదశ లవణ వైద్యము

12 మందులతో అన్నిరోగములను కుదుర్చగల వైద్యవిధానము.
గ్రంథం వెల రూ. 1/4/-
12 మందులు రూ. 3/-
హోలోమోవతి మెడికల్ హాల్,
కోటపాడు పోస్టు, చోడవరం (S O.)
విశాఖపట్నం జిల్లా.

వసంత కుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.
1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

సౌత్ యిండియా

కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లి॥

రేపటి యేర్పాటు నేడే చేసుకొనండి:

కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు పాలిసీవలని లాభములు అనేకములు. బహువిధములు.

లాభదాయకమైన యేజన్సీసంబంధమునకు యీసొసైటీతో పొత్తు కలుపుకొనుడు.

హెడ్డాఫీసు: పో. బా. 182, మదరాసు.



సరి అయిన ఉడుకు రావడానికి తగిన వేడి నివ్వగల లక్షణాలు కలిగి, చెమ్మలేని వంట సాధనం ఇప్పటికి లభించింది. కామధేనులో వాసనలేదు—ఆహార పదార్థాల సహజమయిన వాసనను కాపాడుతుంది. ఇది చాలా శుభ్రమయినది, చేతితో తాకబడదు. 4 గ్యాలనులు, 10 పౌనులు, 5 పౌనులు టిన్నులలో సీలుచేయబడి అమ్మబడుతుంది. నేయికన్నా, వెన్నకన్నా చౌక, అయినా, కామధేను, పదార్థాలకు రుచిని కలిగించడంలో వాటి కేమీ తీసిపోదు.

తయారుచేయువారు:
మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్
మెట్టూరుడాం — దక్షిణ ఇండియా

KVK 1 TG

మేనేజింగు ఏజంట్లు:—శేషశాయి బ్రదర్సు లిమిటెడ్, తిరుచినాపల్లి.
సోల్ సెల్లింగుఏజంట్లు: ఎలైడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్, 120 ఆర్మీనియన్ వీధి, మదరాసు.



BY APPOINTMENT TO THE LATE KING GEORGE V.

మిక్కిలి చక్కని సామగ్రితో హిందూదేశీయుల కొరకు ఇండియాలోనే తయారైనది. 39 సం॥ల అనుభవముతో అతి నిపుణముగా చేయబడిన

షాలిమార్ సరుకు

Shalimar పెయింటు కలరు వార్నీషు కంపెని లిమిటెడు
పోస్టు బాక్సు 136, మదరాసు

ఏజంట్సు: మెసర్స్. శ్రీపాద నరసింహాపు బ్రదర్స్, కాకినాడ, బెజవాడ, విశాఖపట్నము, అండ్ పాలకోల్.

7 & 14 పౌనులు డబ్బాలులోను 28 & 56 పౌనులు డ్రమ్ములలోను దొరకును

SP57

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.